



# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 13-02-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 132 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విభజన హామీలు
# అమలు చేయాల్సిందే

- న్యాయం జరిగి తీరాల్సిందే
- వారి జాతకాలు విప్పితే తలెత్తుకు తిరగలేరు
- దేశాన్ని అభివృద్ధి చేయాలనే యోచన లేదు
- భాజపా నేతలు అసత్యప్రచారాలు చేస్తున్నారు
- 17 పేజీల వినతిపత్రం సమర్పణ
- రాష్ట్రపతిని కలిసిన సీఎం చంద్రబాబు, బృందం



దిల్లీ: ప్రధాని మోదీలో నాయకత్వ లక్షణాలు లేవని, దేశాన్ని అభివృద్ధి చేయాలనే ఆశయం ఏమాత్రం ఆయనకు లేదని ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. తాము న్యాయం కోసం పోరాడుతుంటే, భాజపా నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వారి జాతకాలు విప్పితే మళ్లీ తలెత్తుకుని తిరగలేరని హెచ్చరించారు.

విభజన హామీలపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను సీఎం నేతృత్వంలోని బృందం మంగళవారం కలిసింది. ఏపీకి న్యాయం చేయాలని కోరుతూ 17 పేజీల వినతి పత్రం అందించింది. విభజన చట్టంలోని అంశాలు, రాజధాని నిర్మాణం, రెవెన్యూ లోటు భర్తీ తదితర అంశాలను సీఎం చంద్రబాబు రాష్ట్రపతికి వివరించారు.

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రపతి రాజ్యాంగపరమైన అధినేత అని, అంతిమంగా నిర్ణయాలు తీసుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. తమకు న్యాయం జరగకుంటే కోర్టు తలుపులు తడతామని, అక్కడా న్యాయం జరగకుంటే ప్రజాక్షేత్రాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా అబద్ధాలతోనే భాజపా కాలం వెళ్లదీస్తోందన్నారు. అందుకు రాష్ట్రంలో వైకాపా సహకరిస్తోందన్నారు. భాజపా, వైకాపా

తరువాయి 2లో..

## దర్శక, నిర్మాత
## విజయ బాపినీడు కన్నుమూత

పత్రికా సంపాదకుడు, ప్రముఖ దర్శకుడు, నిర్మాత

సినీ ప్రముఖుల, అభిమానుల అశ్రునివాళి

చంద్రబాబు, కేసీఆర్ సంతాపం



తరువాయి 2లో..

## టీడీపీ తమ్ముళ్లు గజదొంగలు!

- నల్లచొక్కాల్లో అలానే కనిపిస్తున్నారు
- అవి జాగ్రత్తగా దాచుకోండి
- బాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై ఒంటికాలిపై విరుచుకుపడే వైసీపీ ఎంపీ విజయ్‌సాయి రెడ్డి మరోసారి ట్విట్టర్ వేదికగా బాబుపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై ఒంటికాలిపై విరుచుకుపడే వైసీపీ ఎంపీ విజయ్

తరువాయి 2లో..

## ఫిబ్రవరి 15న డీఎస్సీ ఫలితాల వెల్లడి

ఏప్రిల్ 12న ఇంటర్ ఫలితాలు .. వెల్లడించిన మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖ సిటీ: డీఎస్సీ పరీక్షా ఫలితాలను ఈ నెల 15న ప్రకటిస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. పదో తరగతి పరీక్షా ఫలితాలను ఏప్రిల్ 27న

తరువాయి 2లో..

## ప్రస్తుత భారతక్రికెట్ జట్టు
# ప్రపంచంలోనే అత్యుత్తమం

నూతన క్రికెట్ స్టేడియంలో పోటీలు ప్రారంభం

గీతం క్రికెట్ మైదానం దేశంలో అత్యుత్తమం

బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్.ఎస్.కె. ప్రసాద్



సాగర్‌నగర్ : భారత్ క్రికెట్ జట్టు ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్త మ మైన జట్టుగా అవతరించిందని, జట్టు కూర్పు సహితం యువ ఆటగాళ్ళు, సీనియర్‌లతో సమ తుల్యంగా ఉందని భారత క్రికెట్ కంట్రోలు బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటి ఛైర్మన్ ఎమ్.ఎస్.కె. ప్రసాద్ పేర్కొన్నారు. విశాఖలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో దాదాపు 6 కోట్ల రూపాయలతో అంత ర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన క్రికెట్ స్టేడియంను మంగళవారం ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 71 సంవత్సరాల తరువాత ఆస్ట్రేలియాపై వారి దేశంలోనే భారత జట్టు ఎంతో సులభతరంగా విజయాన్ని సాధించిందని తెలిపారు. భారత క్రికెట్ జట్టును

తరువాయి 2లో..

## విశాఖ మన్యంలో రక్తపిపాసి

చిన్నారిని చంపి రక్తం తాగిన మహిళ



పాడేరు: విశాఖ మన్యంలో దారుణం చోటుచేసుకుంది. పెద బయలు మండలం లకేయుపుట్టులో ఆరేళ్ల బాలిక కొర్ర అనితను మేనత్త దారుణంగా హతమార్చింది. చిన్నారిని నరికి చంపి రక్తాన్ని కూడా తాగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. నిందితురాలు లక్ష్మీపేట పంచాయతీ కప్పాడు గ్రామానికి చెందిన వంతాల రస్మో గత నెల రోజుల నుంచి తమ్ముడి ఇంట్లో ఉంటోంది. నాలుగు రోజుల కిందట తమ్ముడి భార్య ఆమెను ఇంటికి వెళ్లాలని చెప్పింది. దీంతో రస్మో ఆగ్రహించి పాపను చంపుతానని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మంగళవారం కట్టెల కోసమని చిన్నారిని

తరువాయి 2లో..






## రామనారాయణంలో
# సూర్యభగవానునికి పూజలు



విజయనగరం: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో మంగళవారం ఉదయం సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు గావించారు. దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో ఆదిత్య హృదయ పారాయణం వేదపాఠశాల విద్యార్థులచే గావించారు. అనంతరం సూర్యనమస్కారాలు చేసారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రవికుమార్ వర్మ, ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాసరావు, నీరజవల్లి దంపతులు, సిఈఓ టి ఎల్ ఎన్ మూర్తి, పరిపాలనాధికారి ఉమా మహేశ్వరరావు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# 14న కనకదుర్గ వారి విగ్రహ ప్రతిష్ఠ

రావికమతం : ఈ నెల 14న రావికమతం మండలం మరుపాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనక దుర్గమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు. 14న ఉదయం 8.35లకు రోహిణినక్షత్రయుక్త, మీనలగ్నమందు ఆలయ కలస, విగ్రహ, యంత్ర ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 12న మంగళవారం ఆలయ ప్రవేశం, వినాయక పూజ, పుణ్యహవాచనం, పరిషత్, అంకురార్పణ, గ్రామ పాలిమేరలు కట్టుట, జలాధివాసం, క్షీరాదివాసం, అగ్నిప్రతిష్టా, నీరాజన మంత్ర పుష్పాలు, సాయంత్రం దుర్గమ్మవారి పాట జరగనుందన్నారు. 13న బుధవారం ఉదయం గోపూజ, ధాన్యాధివాసం, పుష్పాదివాసం, బ్రహ్మ వాసం, నక్షిత్రనవగ్రహ, దుర్గ, రుద్ర మండప ఆవాహనాలు, వాస్తుహోమాలు, నీరాజన మంత్ర పుష్పాలు, సాయంత్రం చినమల్లం, కెపి.అగ్రహారం, గాజువాక వారిచే తప్పిటగుళ్ల పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, విశిష్ట అతిధిగా ఉత్తరాంధ్రా సాధుసంతు పరిషత్ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీస్వామి శ్రీనివాసనందలు రానున్నారన్నారు. 14వ తేదీ గురువారం ఉదయం మండపాలకు పూజ, ప్రతిష్ట యంత్ర, పసినికుండ, బింబ దర్శనం, ప్రముఖుల దర్శనం, ముత్తైదువులచే సామూహిక కుంకుమ, లలిత సహస్రంతో పూజ, పూర్ణాహుమతి, అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధాన కార్యక్రమం జరగనుందన్నారు. సాయంత్రం అమ్మవారికి పూజ, సాంస్కృతి కార్యక్రమాలు జరపనున్నట్లు చెప్పారు. అదే విధంగా కబడ్డీ పోటీలు నిర్వహించనున్నా మన్నారు.



**రథసప్తమి పర్వదినం మంగళవారం కావడంతో పెదవాల్తేరు కొలువుదీరిన కరకచెట్టు పోలమాంబ అమ్మవారిని తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త పద్మజ శ్రీనివాస్ వంశీకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో పసుపు, కుంకుమ పూజ చేసి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకలు మరియు శ్రీనివాస్ పూజను కొనసాగించారు. అమ్మవారి దయ వుంటే సకల సంపదలు వున్నట్లేనని, అందరికీ అమ్మవారి ఆశీస్సులు వుండాలని కోరారు. ఈ కార్యక్రమమంలో ముఖ్య నాయకులు చిన్నిపిల్లి లక్ష్మణరెడ్డి, పిళ్ళా దాసరాజు, కండిపల్లి శ్రీధర్, వై.ఎస్.రమణారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# దేవునికే శఠగోపం... అన్యాక్రాంతమౌతున్న మాన్యం



విజయనగరం: వాళ్ళు నిత్యం దేవుని పేరుతో మాన్యాలను తమ సొంత ఆస్థులుగా కాపాడుకుంటారు. ఎవరికీ పట్టించుకోరు. దానికో దేవస్థానం ఉందని...అది ఎప్పుడూ మౌన నిద్రలో ఉంటుందని తెలుసు. ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా దులుపుకునివెళ్ళడం వారి నైజం. ఇది నగరానికి నడిబొడ్డు ఉన్న శ్రీమన్నార్ రాజ గోపాలస్వామి దేవాలయం దుస్థితి. ఇక్కడ ఉన్న భూముల్లో సగానికి సగం ప్రేవేటుకమిటీదే పెత్తనం. నిజానికి పేరుకే ఆ కమిటీ ప్రభుత్వానిది. కానీ, దానిలో పెద్దలదే ఆధిపత్యం. దేవాలయానికి చెందిన గుడిశగుళ్ళు తన స్వంత పార్కింగ్ స్థలంగా మార్చుకుంటే మరొకరు అక్కడ తనకున్న స్థలం చాలలేదని తెగ బాధపడ ిపోయి. ప్రక్కన ఉన్న పురపాలక సంఘ కాలువను... దేవస్థానం భూములవైపు మళ్ళించి దేవాలయ స్థలాన్ని ఆక్రమించి అమ్మకానికి పెడతాడు. మరొకరు వివిధ సంఘాల సమావేశాలు, కు, మత సమావేశాలు యదేచ్ఛగా నిర్వహించి పెద్దల సాక్షిగానే పనులు చేయించు కుంటాడు. అక్కడ జరుగుతున్న ఏ భాగోతం కూడా బయలకు రాదు. వచ్చినా, వారిపై బెది రింపులు. ఇన్నీ చూస్తున్న దేవాదాయ శాఖ తమకెందుకులే అన్నట్టు అంటీ అట్టనట్లు తిఉగుతారు. కనీసం పురపాలక సంఘం నాయకులేనా చర్యలు తీసు కుంటారా అంటే అదీ కూడా కులాన్ని అడ్డపెట్టుకుని ముసుగులు వేసుకుంటున్నారని భక్తులు చెబుతున్నారు. ఇక దేవాలయ పెద్దలు నిజానికి అక్కడున్న కొందరి భూములని తమవిగా ప్రకటించుకున్నారు. దానిపై కొందరు కోర్టుకు వెళ్ళడం స్టే తీకోవడం జరిగింది. కొందరికి న్యాయస్థానం వారి భూములుగానే డిక్లేర్ చేస్తూ సంబంధిత అధికారులకు అక్షితలు వేసింది. అయినా దేముడంటే భయం... న్యాయమంటే బెదురు లేకుండా ఇంకా అదే పనిలో పెద్దలు మునిగి పోయారు. అధికారులు స్పందించ కుంటే అలా పాతబస్టాండ్ దగ్గర ఉన్న చెరువును కప్పినట్టే దీనిని కప్పి దుకాణాలు కట్టుకుని, అమ్ము కుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## దర్శక, నిర్మాత
## విజయ బాపినీడు కన్నుమూత
## సినీ ప్రముఖుల అశ్రునివాళి - చంద్రబాబు, కేసీఆర్ సంతాపం



హైదరాబాద్: ప్రముఖ దర్శకుడు, నిర్మాత, తెలుగు సినీ పరిశ్రమకు పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన విజయ బాపినీడు (86) కన్నుమూశారు. అనారోగ్య కారణంతో ఆయన మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. విజయ బాపినీడు అసలు పేరు గుత్తా బాపినీడు చౌదరి. చిత్రపరిశ్రమలో విజయబాపినీడుగా సుపరిచితమైన ఆయన 1936 సెప్టెంబర్ 22న ఏలూరు సమీపంలోని చాటపర్రులో జన్మించారు. ఏలూరులోని సీఆర్ఆర్ కళాశాలలో బీఏ వరకు చదివి కొంతకాలం వైద్యారోగ్య శాఖలో పనిచేశారు. గుత్తా బాపినీడు పేరుతో పలు రచనలు చేశారు. మద్రాస్‌లో బొమ్మరిల్లు, విజయ పత్రికలను సంపాదకుడిగా ఆయన వ్యవహరించారు. మొత్తం 22 సినిమాలకు ఆయన దర్శకత్వం వహించారు. ఎక్కువగా చిరంజీవి, శోభన్ బాబు చిత్రాలకు దర్శకుడిగా వ్యవహరించారు. గ్యాంగ్‌లీడర్, ఖైదీ నం.786, బిగ్‌బాస్, మగధీరుడు, పట్నం వచ్చిన పతివ్రతలు, మహానగరంలో మాయగాడు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇండియన్ ఫిల్మ్, నీలిమ పత్రికలకు సంపాదకునిగానూ వ్యవహరించారు. నటుడు కృష్ణతో కృష్ణ గారడీ, రాజేంద్ర ప్రసాద్‌తో వాలు జడ తోలు బెల్టు, దొంగ కోళ్లు, సీతాపతి చలో తిరుపతి సినిమాలు తీశారు.

చంద్రబాబు, కేసీఆర్ సంతాపం

సినీ దర్శకుడు విజయ బాపినీడు మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. విజయ బాపినీడు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ బదిలీ

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజు బదిలీ అయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయనను తూర్పుగోదావరి జిల్లా తుని కమిషనర్‌గా నియమించారు. జివిఎంసిలో సహాయ సంచాలకులుగా పని చేస్తున్న పి.సింహాచలం యలమంచిలి కమిషనర్‌గా నియమితులయ్యారు.

# 15న లక్ష ప్రమిదలతో దీపారాధన

నర్సీపట్నం : స్థానిక షిర్డీసాయి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న లక్ష ప్రమిదలతో దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కమిటీ ప్రతినిధులు తెలిపారు. బీష్మ ఏకాదశి సందర్భంగా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించే లక్ష ప్రమిదల దీపారాధన, షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గని విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షుడు పెదిరెడ్ల ఎర్రిబాబు, కార్యదర్శి వి.రామచంద్రరావు, కోశాధికారి లంక ఈశ్వరరావు, ఎం.శంకరరావు కోరారు.

# ఘనంగా కొమరవోలు శ్రీగౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

రోలుగుంట : కొమరవోలు గ్రామంలో మంగళవారం శ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల విద్యుత్ బల్బులతో అలంకరించారు. ఉత్సవంలో భాగంగా స్థానిక రామమందిరం వద్ద ఉత్సవ మూర్తులను పల్లకిపై భక్తులు సంద నార్థం ఉంచారు. సాయంత్రం గ్రామస్థాయిలో భజన, కోలాటం పోటీలు నిర్వహించి రాత్రి ఉత్సవ మార్తులను ఊరేగించారు. అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## గురుకుల పాఠశాలకు
# దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం: రాష్ట్ర గురుకుల, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 2019-20 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైను, రార్శా విద్యల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర మైనార్టీ కార్పరేషన్ ఒక ప్రకటనలో తెలి పింది. ఈ నెల 20వ తదేఈ వరకు అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులుమార్చి3వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగు ప్రవేశ పరీక్షలకు హాజరుకావాలని సంస్థ కార్యనిర్వాహకక సంచాలకులు వై.శంకరరావు తెలిపారు.

# 15న కాగుపాటి కవితాకిరణాలు పుస్తకావిష్కరణ

విజయనగరం: ప్రముఖ రచయిత, సినీ, టీవీ నటులు కాగుపాటి నారాయణమూర్తి(లక్ష్మీకిరణం) రాసిన కాగుపాటి కవితాకిరణాలు అనే పుస్తకాన్ని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో ఆవిష్కరించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ గేదెల తిరుపతిరావు హాజరుకానున్నారని సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురుప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## 15,16 తేదీల్లో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

గొలుగొండ : మండలంలో జోగుంపేట గ్రామంలో ఈ నెల 15, 16 తేదీల్లో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. జోగుంపేట గ్రామంలోది గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## టీడీపీ తమ్ముళ్లు గజదొంగలు!

సాయి రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ట్విట్టర్ వేదికగా బాబుపై విరుచుకుపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయడంలో కేంద్రం వైఖరిని తప్పుబడుతూ నల్ల చొక్కాలు ధరించి సీఎం చంద్రబాబు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై వైసీపీ నేత విజయసాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ నల్ల చొక్కాలను చంద్రబాబు జాగ్రత్తగా దాచుకోవాలని, ఎందుకంటే, వచ్చే ఎన్నికల్లో టీడీపీ పరాజయం పాలైతే, వాటిని ధరించి ప్రజలకు నిరసన తెలపొచ్చని వ్యాఖ్యానించారు. ఈ మేరకు విజయసాయిరెడ్డి వరుస ట్వీట్లతో విరుచుకుపడ్డారు.

## విశాఖ మన్యంలో రక్తపిపాసి

కొండపైకి తీసుకెళ్లి కత్తితో బలంగా మెడపై మోదడంతో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్థులు సమాచారం తెలుసుకొని వెళ్లగా.. అప్పటికే బాలిక మృతి చెందింది. దీంతో నిందితురాలిని గ్రామస్థులు పట్టుకొని చెట్టుకు కట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫిబ్రవరి 15న డీఎస్సీ ఫలితాల వెల్లడి

వెల్లడిస్తామని వివరించారు. వీటితో పాటు పలు ముఖ్యమైన ప్రవేశ పరీక్షలు, వాటి ఫలితాలు వెల్లడించే తేదీలను మంత్రి ప్రకటించారు. ఈ మేరకు విశాఖలో మంగళవారం మీడియాతో మాట్లాడారు.

మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని మంత్రి తెలిపారు. పరీక్షలకు మొత్తం 6,21,623 మంది విద్యార్థులు హాజరవుతారని, 2,838 కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఏప్రిల్ 27న పదో తరగతి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇంటర్ పరీక్షలకు 10,17,600 మంది విద్యార్థులు హాజరవుతారని, మొత్తం 1430 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఏప్రిల్ 12న ఇంటర్ ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

ప్రవేశ పరీక్షల తేదీలు..
ఏప్రిల్ 19న ఏపీ ఈసెట్.. మే 30న ఫలితాలు
ఏప్రిల్ 20 నుంచి 24 వరకు ఏపీ ఎంసెట్ పరీక్షలు.. మే 1న ఫలితాలు
ఏప్రిల్ 26న ఐసెట్.. మే 3న ఫలితాలు వెల్లడి
మే 1 నుంచి 4 వరకు ఏపీ పీజీసెట్ పరీక్షలు.. మే 11న ఫలితాలు
మే 6న ఏపీ ఈడీసెట్.. మే 10న ఫలితాలు
మే 6న ఏపీ లాసెట్ పరీక్షలు.. మే 13న ఫలితాలు
మే 6 నుంచి 15 వరకు ఏపీ పీఈసెట్.. మే 25న ఫలితాలు

# ప్రస్తుత భారత క్రికెట్ జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమం



ప్రస్తుతం అత్యుత్తమంగా మలిచామని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రానున్న ప్రపంచ కప్ పోటీలకు దాదాపు ఒకటి రెండు మార్పులు మినహా ఇదే జట్టు పోటీలో దిగే అవకాశం ఉందన్నారు. 1983 సంవత్సరంలో కపిల్‌దేవ్ సారధ్యంలో యువతరం ఆటగాళ్ళు, సీనియర్‌లతో కూడిన జట్టు విజయాన్ని అందుకుందని, ప్రస్తుతం విరాట్ కొహ్లి నేతృత్వంలో ఉన్న భారత జట్టు అదే కూర్పుతో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తోందన్నారు.

*గీతం క్రికెట్ మైదానం దేశంలో అత్యుత్తమం:*

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్మంచిన క్రికెట్ మైదానం దేశంలో తాను చూసిన 300 క్రికెట్ మైదానాలలో అత్యుత్తమమైనదని బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్ ఎమ్.ఎస్.కె.ప్రసాద్ ప్రశంసించారు. ఈ మైదానంలో అత్యుత్తమ క్రికెట్ పోటీలు జరిపించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎమ్,శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం కార్యదర్శి బి.వి.మోహనరావు, సంయుక్త కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఛైర్మన్ డాక్టర్ పి.అంకమ్మచౌదరి, ఏయు ఫిజకల్ ఎడ్యూకేషన్ విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.విజయమోహన్, గీతం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన క్రికెట్ స్టేడియంలో జరిగిన పోటీలను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్.ఎస్.కె. ప్రసాద్, గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు.

# విభజన హామీలు అమలు చేయాల్సిందే

( మొదటి పేజీ తరువాయి )



కలిసి పోటీ చేయాలని చెప్పారు. రాష్ట్రంపై అంత చిత్తశుద్ధే ఉంటే తెదేపా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. హెూదా కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాకుళం వాసి మృతి పట్ల చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు.

ఢిల్లీలో ఏపి ప్రయోజనాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతితో సమావేశమయ్యారు. తనతో సహ 11 మంది బృందం తో రాష్ట్రపతి వద్దకు వెళ్లిన సీయం రాజ్యసభ లో ఇచ్చిన హామీలను అమలు చేసేలా చూడాలని కోరారు. ఆ తరువాత మాట్లాడిన సీయం ప్రధాని మోదీ..జగన్ పై విరుచుకుపడ్డారు.

మోదీకి జగన్ ఊడిగం చేస్తున్నారు..

ఏపి ప్రతిపక్ష నేత జగన్‌ను మోదీ కాపాడుతున్నారని.. అవినీతి అంతం చేస్తామని చెప్పిన మోదీ ఇప్పుడు వారిని రక్షిం చే పనితో పడ్డారి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. జగన్ -మోదీ కలిసే ఉన్నారని చెప్పుకొచ్చారు. కేసుల మాఫీ కోసం జగన్ ప్రధాని మోదీ కి ఊడిగం చేస్తున్నారని.. ఆయన మోదీ మోచేతి నీరు తాగినా తమకు అభ్యంతరం లే దని పేర్కొన్నారు. కేంద్రం పై అవిశ్వాసం పెట్టే సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాల్సి వస్తుందని తె లిసి ముందుగానే రాజీనామా చేసి వెళ్లిపోయారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మోదీ-కేసీఆర్ నుండి డబ్బులు తీ సుకొని పంపిణీ చేసేందుకు జగన్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ -బిజెపి కలిసి పోటీ చేయాలని సూచించారు. తాను జగన్ ను ఆహ్వానించలేదని.. క్షమాపణ చెప్పిన తాము చేసే పోరాటానికి మద్దతు ఇస్తే కలుపుకుపోతామని చెప్పుకొచ్చారు.

మోదీ గుండెల్లో నిద్రపోతా..

తాము ఏపి ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. ఏపి పై ప్రధాని మోదీ వివక్ష చూపిస్తున్నారని ఫైర్ అయ్యారు. మోదీ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని, మనోభావా లతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఇది మంచిదికాదని, అందుకే ఢిల్లీ నడివీధుల్లో ప్రజల తరపున నిరసన తెలుపుతూ పాదయాత్ర చేస్తున్నామని అన్నారు.

# ఏయూను సందర్శించిన జపాన్ ఆచార్యులు

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని జపాన్‌లోని వసేడ విశ్వవిద్యాలయం ఆచార్యురాలు సుమికో కుబో సందర్శించారు. గోదావరి బేసినల్‌లో జరుపుతున్న పరిశోధనలను వివరించారు. కార్యక్రమంలో జియో ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు కె.నాగేశ్వర రావు, ఆంత్రపాలజీ ఆచార్యులు పి.విజయ ప్రకాష్, కార్యక్రమంలో జియో ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జపాన్ ఆచార్యురాలిని ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వర రావు సత్కరించారు.

# అదనపు అంతస్థు నిర్మాణం ప్రారంభం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఇసిఇ) విభాగంలో నూతన అంతస్థు నిర్మాణం పనులు మంగళ వారం ఉదయం ప్రారంభించారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు పూజ కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. జె.సి బోస్ బ్లాక్‌లో నూతన అంతస్థును నిర్మిస్తున్నారు.1.2 కోట్లు వ్యయంతో 7500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన అంతస్థును నిర్మిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదులు నిర్మాణం జరపనున్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య జి.శశిభూషణ రావు, విభాగ ఆచార్యులు, చీఫ్ ఇంజనీర్ ఎం.జి మాధవ బాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ లబ్ధిదారులకు అవగాహనా సదస్సు



సింహాచలం : 72 వ పరిధి సింహాచలం కుమ్మరిదిబ్బ జీవీఎంసీ కళ్యాణమండపంలో టిడ్కో గ ృహ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం టీడీపీ 72 వ వార్డు అధ్యక్షుడు పిసినివరాహ నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు శాంక్షన్ చేయించిన 564 గ ృహ లబ్దిదారులకు టీడీపీ నాయకులూ జీవీఎంసీ అధికారులు లబ్ది దారులకు అవగాహన కల్పించారు .

ఈ సంధర్భంగా నాయకులూ అధికారులు మాట్లాడుతూ టిడ్కో లబ్ధిదారులకు అందరకి దబ్బుందప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మాణంచేపడుతున్నామని అత్యంత దృ ఢంగా ఆధునికంగా బారీహంగులతో నిర్మాణం చేపడుతున్నామని అందరకి సొంతింటికల చంద్రన్న నిజంచేస్తున్నారని ఇది ఎలెక్షన్ స్టంట్ కాదని చంద్రన్న మళ్లీగెలిచి ధరఖాస్తుచేసు కున్నఅర్హులందరికి ఇల్లు ఇస్తారని సుమారు 12 లక్షల విలువచేసే ఈ గ ృహానికి లబ్ధిదారులు అందరూ యజమానులు కాబోతున్నారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ జీవీఎంసీ జోన్ 6 యూ సి డి పి సి ప్రసాద్ మరియు నరసింహులు మరియు టీడీపీ నాయకులు కర్రి స్వామి సతివాడ శంకరరావు లండ శ్రీను పంచదార్ల శ్రీనివాసు మేక కాసుగోపాల్ నరవల అప్పారావు గంగ్రెడ్డి వెంకటరమణ ఇతర టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యోగా డిప్లమో కోర్సు ప్రారంభం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




ఆంధ్రవిశ్వవిద్యాలయం : యోగా కేంద్రంలో రక్షణ రంగాల ఉద్యోగులకు నిర్వహిస్తున్న యోగా సర్టిఫీకేట్ కోర్సును ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ప్రారంభించారు. రక్షణ రంగాలతో చేసుకున్న ఎఓయూలలో భాగంగా రక్షణ రంగాల ఉఉద్యోగులకు యోగా సర్టిఫీకేట్ కోర్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు, యోగ కేంద్రం సంచాలకులు డాక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో అట్టహాసంగా ప్రారంభమయిన

# ‘గుసాక్ కార్నివాల్’

## వందల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు



సాగర్‌నగర్ : విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, పరస్పరం ఆలోచనలను పంచుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువజనోత్సవం ‘గుసాక్ కార్నివాల్-2019’’ (గీతం యూనివర్సిటి సైన్స్ యాక్టివిటీ సెంటర్) మంగళవారం వందలాది మంది విద్యార్థుల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభం అయింది. విద్యార్థుల సాంకేతిక ప్రదర్శనను గీతం అధ్యక్షులు ఎమ్,శ్రీభరత్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. గీతం యూనివర్సిటి సైన్స్ యాక్టివిటీ సెంటర్ నుంచి ఎందరో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, మరికొందరు స్టార్టప్ కంపెనీలనుత ‘గుసాక్’ పేరిట గీతం లో నెలకొల్పిన విభాగానికి జాతీయ స్థాయి గుర్తింపు ఉందన్నారు. గౌరవ అతిధిగా హాజరైన భారత ప్రభుత్వ మేదో హక్కుల పరిరక్షణ విభాగం డిప్యూటీ మేనేజర్ బిజయకుమార్ సాహో ‘గుసాక్ కార్నివాల్-2019’ విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు సాంకేతిక నమూనాలు పేటెంట్ హక్కులు పొందడానికి అర్హమైనవి ప్రశంసించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇన్‌చారిజ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామ కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.కె.వ.జి.డి. బాలాజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సహాయ డైరక్టర్ డాక్టర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్స్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, ప్రొఫెసర్ పి.షీలా తదితరులు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న ఐటి పరిశ్రమల వర్క్‌షాప్‌లు, చర్చలు:

గుసాక్-కార్నివాల్ -2019 లో భాగంగా మొదటి రోజు ఆకట్టుకునే విధంగా చర్చలు, వర్క్‌షాప్‌లు నిర్వహించారు. ప్రముఖ ఐటి రంగ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టి.సి,ఎస్) డేటా సైన్స్ పై వర్క్‌షాప్ నిర్వహించగా మరో ఐటి దిగ్గజం ఎక్సెంచూర్ రీఇన్‌వెంటింగ్ ఐఓటి బియాండ్ అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమం విశేషంగా అకట్టుకున్నాయి. అలాగే సోరోకో సాఫ్ట్ ఇండియా సంస్థ పైథాన్ పై వర్క్‌షాప్ నిర్వహించగా ఎకార్న్ ఎంబెడెడ్ సంస్థ ఇండస్ట్రీ 4.0 అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. వీటితో పాటు వివిధ సంస్థలకు చెందిన మానవ వనరుల విభాగం నిపుణులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ‘రోబోలు భారత యువత భవిష్యత్తు’ అనే చర్చా కార్యక్రమం ఆసక్తిగా సాగింది. ప్రపంచంలో ప్రపంచంలో అధిక సంఖ్యలో యువత గల భారతదేశంలో కంపెనీలు ఆటోమేషన్, కృత్రిమ మేధను ఆశ్రయిస్తే నిరుద్యోగం పెరుగుతుందన్న వాదనతో పాటు రోబోలు వినియోగించే పరిస్థితి వస్తే నూతన చట్టాలు, నియంత్రణ చర్యలు అవసరమని సూచనలు విద్యార్థులు చేశారు.

కార్నివాల్‌లో భాగంగా నిర్వహిచిన ఫిలిం ఫెస్టివల్ లో విద్యార్థులు పలు లఘుచిత్రాలను ప్రదర్శించారు.మొదటి రోజు జరిగిన కార్యక్రమానికి గీతా గోవిందం చిత్ర దర్శకడు పరశురామ్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు.సాయంత్రం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## చంద్రంపాలెం జిల్లా పరిషత్ స్కూల్లో

# రధసప్తమి వేడుకలు



మధురవాడ : రధసప్తమి సందర్భంగా మంగళవారం చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు రాజబాబు ఆధ్వర్యంలో ఫిసికల్ డైరెక్టర్ రాము నిర్వహణలో 1500 మంది విద్యార్థులతో సూర్యనమస్కారములు చేయంచారు, సూర్య నమస్కారాల వలన ఊపిరితిత్తులు, జీర్ణకోశం, నాడీ మండలం, గుండె మొదలైన అవయవాలన్నీ బలపడి రక్తప్రసారం సక్రమంగా జరుగుతుందని,వీటి వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పన్నెండు భంగిమలతో కూడిన సూర్యనమస్కారాలలో ఒక సంక్షిప్తమైన ప్రాణాయామం, ధ్యానం సమ్మిళితమైన వ్యాయామం ఇమిడి ఉన్నాయని. విద్యార్థి దశనుండి అలవర్చుకోవడం వలన చదువుతో పాటు అన్నిరంగాలలో రాణించగలరని ప్రధాన ఉపాధ్యాయులు రాజబాబు తెలిపారు, ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ రాధాకృష్ణ మూర్తి, దివాకర్, సి ఐ హిమబిందు తదితరులు పాల్గున్నారు.

## భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

మధురవాడ : పీఎంపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో గత నెల రోజులనుంచి నిర్వహించిన తానికీలలో సుమారు 77 మంది మందు బాబులు పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు చేశామని పీఎంపాలెం ట్రాఫిక్ సి ఐ చబుద్రశేఖర్ తెలిపారు. 3 ధపాలుగా విచారించిన ఎక్సు నాయ్యస్థానం 74 ,200 రూపాయలు జరిమాణగా విధించిందని తెలిపారు.

# సమగ్ర సమాచారాన్ని ప్రజలకు ముందుకు తేవాలి

## వి న్యూస్ ప్రారంభోత్సవంలో మంత్రి అయ్యన్న

నర్సీపట్నం : నర్సీపట్నం సమగ్ర సమాచారాన్ని మీ ముందుకు తెచ్చే వి న్యూస్ ఛానల్‌ను మంగళవారం మంత్రి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాసమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషిచేయాలన్నారు. ఆ ఛానల్ నర్సీపట్నం ఏపి ఫైబర్‌లో ప్రతీ రోజు ఉదయం 7.30 గంటలకు, మధ్యాహ్నం 12.30 గంటలకు, రాత్రి 8.30 గంటలకు లోకల్ న్యూస్ బులిటెన్ ప్రచారం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ వి న్యూస్ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛానల్ రిపోర్టర్లు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పులిగా మురళీ, జామిశెట్టి శ్రీధర్, భరత్, ఎడిటింగ్ జెట్టి శంకర్, ఏపి ఫైబర్ ఆపరేటర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చు రోగులకు మందుల కొనుగోలుకు సూచించొద్దు

**రోగులను ఆసుపత్రినుండి ఇంటికి పంపించేటపుడు రవాణా సదుపాయాన్ని కల్పించాలి**

**ఆ విషయాన్ని వైద్యులు ప్రిస్కిప్షన్(చీటీలో) లో సూచించాలి .. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల శాతం పెంచాలి**

**విశాఖ జిల్లా కలెక్టర్ కె.భాస్కర్**



విశాఖపట్నం : ప్రాధమిక వైద్య కేంద్రాలు, కమ్యూనిటీ వైద్య కేంద్రాలలో వైద్యాధికారులు రోగులకు మంచి వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి , డిసి హెచ్ ఎస్, ఇతర వైద్యాధికారులతో కలక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ పి హెచ్ సి, సి హెచ్ సి లలో మంచి వైద్య సేవలు అందినపుడు రోగుల తాకిడి పెరుగుతుందన్నారు. ప్రజలు పి హెచ్ సిలలో వైద్య సేవలు పొందగలిగితే వైద్యం మీద ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మరియు పలు ఎన్జిఒలచే నిర్వహింపబడుతున్న అంబులెన్స్ లు రోగుల తరలింపులో ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించకుండా సేవలందించాలన్నారు. రోగులను ఆసుపత్రి నుండి వేరొక ఆసుపత్రికి సిఫార్స్ చేసినపుడు వారికి రవాణా విషయాన్ని కూడ ప్రిస్కిప్షన్ లో తప్పని సరిగా సూచించాలన్నారు. అదేవిధంగా పి హెచ్ సి లలో సాధారణ ప్రసవాలు చేపట్టి ఏరియా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులకు వెళ్లకుండా చూడాలన్నారు. 50 శాతం ప్రసవాలు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేలా జిల్లా వైద్యాధికారి వైద్యాధికారులకు సూచించాలన్నారు.

క్షేత్రస్థాయిలోని పి హెచ్ సిలు , సి హెచ్ సిలలో అనుబవజ్ఞులైన వైద్యులను నియమించాలన్నారు. అక్కడ రోగులకు ఇతర వైద్యులు/వైద్యాలయాలు అందుబాటులో ఉండవన్నారు. జిల్లాలో మాత్రమే ఇంకా గృహ ప్రసవాలు జరుగుతున్నాయని ఇందులో మార్పు రావాలన్నారు. ఎ ఎన్ ఎమ్, అంగన్వాడీ , ఆశా వర్కర్లు వారి ప్రాంతాలలో గర్భిణీల వివరాలు తెలుసుకుంటూ దగ్గరలోని పి హెచ్ సిలలో చేర్పించాలన్నారు. ముంచింగపుట్టులో ప్రసవం తదుపరి వారిని ఇంటికి రవాణాసదుపాయాన్ని శత శాతం అందజేయకపోవడాన్ని కలక్టర్ ప్రశ్నించారు. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ సేవల వివరాలను ఇక పై తెలియ జేయాలన్నారు. ప్రభుత్వ వైద్య శాలలలో సీటీ స్కాన్, ఎం ఆర్ ఐ, ఎక్సరే యూనిట్లు ఏవైనా మరమ్మత్తులకు వస్తే మొట్టమొదట తనకు తెలియజేయాలన్నారు. ఆయా వైద్య పరికరాలకు బాధ్యులు ఎవరో వారు వాటి నిర్వహణను ఖచ్చితంగా ఎప్పటికపుడు పరిశీలిస్తూ అవి నిరంతరం పనిచేసే స్థితిలో ఉండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు.

పి హెచ్ సిలు, సి హెచ్ సిలు అన్నింటిలో మందులు, సిరంజీలు, ఇతర అవసరమైన సామాగ్రి తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. మందులు ఒక పి హెచ్ సి లో లక్షలలో స్టాకు వుండి వేరొక పి హెచ్ సి లో ఒక్కటి కూడా లేకపోవడం మిస్ మేనేజ్ మెంట్ అవుతుందన్నారు. రెండు వారాలకు సరిపడా మందులు ప్రతి పి హెచ్ సి /సి హెచ్ సి లలో స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ సేవలపై చర్చిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ సేవలు బాగా అందించాలన్నారు. ప్రభుత్వ/ ప్రైవేటు రంగాలలో డయాలసిస్ ఎన్నెన్ని జరుగుతున్నాయో వివరాలు తెలపాలన్నారు.

ఎయిడ్స్ రోగులకు వైద్య పరీక్షలు/ కౌన్సెలింగ్ , మందుల సరఫరా పై చర్చించారు. ఎయిడ్స్ రోగులందరికి అవసరమైన మందులు అందించాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సిబ్బంది , డాక్టర్ మొదలుకొని వార్డుబాయ్ వరకు డ్రెస్ కోడ్ , వారి పేరు, హోదా, సూచిస్తూ ఐడి కార్డు తప్పని సరిగా వాడాలన్నారు. జిల్లా వైద్యాధికారి, డాక్టర్లు దీని అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల వాహనాలన్ని కండిషన్ లో ఉండి మంచి సేవలను అందించాలన్నారు. వాహనాలు, డ్రైవర్ల వివరాలను స్థితిగతులను తెలియ జేయాలన్నారు. ఆశావర్కర్లు అందరికి సత్వరమే జీతాల చెల్లింపునకు తగు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.తిరుపతిరావు, డిసిఎన్ ఎస్ నాయక్, ప్రాజెక్టు డైరక్టర్ ఐ సి డి ఎస్ సునంద, జిల్లా పంచాయితీ అధికారి కృష్ణకుమారి, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

విజయభాను

సంపాదకీయం

# గో రక్షణ వివాదం

మధ్యప్రదేశ్ ప్రభుత్వం గత బీజేపీ పాలనలో మాదిరిగానే, గో రక్షణ పేర అనుమానితులపై జాతీయ భద్రతా చట్టాన్ని ప్రయోగించడం దిగ్భ్రాంతికరం. ఇటీవల ఖాండ్వా జిల్లాలో ఆవును చంపారనే అనుమానంతో ముగ్గురిపై జాతీయ భద్రతా చట్టాన్ని ప్రయోగించింది. ఇదేరీతిలో మాళ్వా జిల్లాలో ఆవులను తరలిస్తున్నారనే ఆరోపణపై ఇద్దరిపై ఇదే చట్టాన్ని ఉపయోగించింది. ఉత్తర భారతంలో ఇప్పటికే ఆవును చంపారనో లేక తరలిస్తున్నారనో అనేకమందిపై మూకదాడులు జరిగాయి. మధ్యప్రదేశ్‌లోనే గత బీజేపీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో 22 మందిని ఈ నిరంకుశ చట్టం ప్రకారం అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గో రక్షణ పేర అనుసరిస్తున్న విధానాలు బలహీన వర్గాలలో ఆందోళన కలిగిస్తున్నాయి. జాతీయ భద్రతా చట్టాన్ని దేశ భద్రత కోసం విద్రోహాలను కట్ట డి చేయడానికి ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం- వ్యక్తి నేరం చేయకున్నా, చేస్తాడనే అనుమానం ఉంటే చాలు, విచారణ జరుపకుండానే ఏడాది పాటు నిర్బంధంలో పెట్టవచ్చు. ఇటువంటి చట్టాన్ని గో రక్షణ కోసమని సాధారణ పౌరులపై ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధం. గో హత్య, తరలింపు అనుమానాలకు గురైనవారిని మూక దాడుల నుంచి కాపాడవలసింది పోయి, వారినే దండించడం సమర్థనీయం కాదు. భిన్న మత విశ్వాసాలు, ఆహార అలవాట్లున్న సమాజంలో బలహీనవర్గాలను భద్రతారాహిత్యానికి గురి చేయకూడదు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం వ్యతిరేకించడానికి కూడా జంకుతున్నది. కేరళలో అయ్యప్ప ఆలయ వివాదంలోనూ కాంగ్రెస్ పార్టీ ధైర్యంగా నిలబడలేకపోయింది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజస్థాన్ ప్రభుత్వం కూడా గో రక్షణను ఒక ప్రధాన అజెండాగా స్వీకరించాలని భావిస్తున్న ది. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలోనే గోరక్షణ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ చేర్చింది. తాము అధికారంలోకి వస్తే గోశాలల కు నిధులు పెంచుతామని, అత్యాధునిక వసతులు కల్పిస్తామని, వీధి ఆవుల సమస్యను పరిష్కరిస్తామని, స్థానిక జాతులను కాపాడుతామ ని హామీ ఇచ్చింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో గో రక్షణ బాధ్యత చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉత్త రప్రదేశ్ అనుభవాలను గమనంలోకి తీసుకోవాలె. ప్రభుత్వ విధానాలు, మూకదాడుల మూలంగా, యూపీలో కబేళాలు మూతపడ్డా యి. ఆవులను ఆహారంగా తీసుకోవడం కాదుగదా, రవాణా చేయడానికి కూడా భయపడే పరిస్థితి ఉన్నది. దీనివల్ల ఆవులు పంట చేన్లలో పడి మేయడం రైతులకు పెద్ద సమస్యగా మారింది. ఒక పత్రికా కథనం ప్రకారం.. యూపీలోని సీతాపూర్ జిల్లాలోని ఒక గ్రామంలో వేలాది ప్రజలు సమావేశమై డబ్బు పోగుచేసుకొని అంతా కలిసి ట్రాక్టర్లలో వందలాది ఆవులను నేపాల్ సరిహద్దులోని అభయారణ్యంలో వదలాలని నిర్ణయించుకున్నారు. ఆవులను తరలించేవారిపై దాడులు జరుగకుండా గ్రామస్తులు మోటారు సైకిళ్లపై కాపలాగా వెళ్ళారు. ఈ తరలింపు జరుగుతుంటే, దారిన ఉండే గ్రామస్తులు ఆవులను తమ గ్రామాల్లో వదలకుండా బాటకు ఇరువైపులా కాపలా కాశారు. చివరికి ఆడవిలో వదులతున్నప్పుడు, సమీప గ్రామస్తులు వచ్చి గొడవ చేసి కొన్ని ఆవులను పట్టాలకు కట్టివేశారు. ఘర్షణ జరిగి ఇరువైపులా రైతులు గాయపడ్డారు. ముప్పైకి పైగా ఆవులు అప్పు డే వచ్చిన రైలు కింద పడిపోయాయి. ఇటీవలికాలంలో అడవి దాటి వస్తున్న భారతీయ ఆవులు నేపాల్ రైతులకు సమస్యగా మారిపోయాయి. ఒకప్పుడు సంచారజాతులు పశు మాంసాన్ని ఆహారంగా స్వీకరించినప్పుడు, గోవుకు ప్రాధా న్యం ఎక్కువగా ఉండేది. వ్యవసాయ సమాజంలో మానవులు జంతువులను మచ్చిక చేసుకొని ఉపయోగించు కునేవారు. గోవు పాలకే కాదు, పెండకు ఉపయోగం ఉండేది. కానీ ఇప్పుడు వ్యవసాయంలో యాంత్రీకరణ జరిగి పశువుల పాత్ర లేకుండా పోయింది. దున్నడం మొదలుకొని, బంతి కుప్ప కొట్టడానికి కూడా యంత్రాలనే వాడుతున్నారు. పాల కోసం విదేశీ సంకర జాతులను ప్రోత్సహిస్తున్నారు. అందువల్ల గో పరిరక్షణ అనేది భావోద్వేగ అంశమే తప్ప, వాస్తవ జీవనంతో ముడిపడ్డది కాదు. ఆవులను కాపాడుకోవాలను కోవడంలో తప్పులేదు. ఆవులనే కాదు, సమస్త వ ృక్ష, జంతుజాలాన్ని, ప్రక ృతిని కాపాడుకుందాం. ఇది అభివ ృద్ధి చెందిన జీవులుగా మన బాధ్యత. ఈ భూగోళంపై మానవాళి ఒంటరిగా బతుకలేదు. వైవిధ్యం ప్రక ృతి ధర్మం. కానీ గో రక్షణ ఒక రాజకీయ అస్త్రంగా మన ముందుకువచ్చింది. మానవుల్లోని వైవిధ్యాన్ని గౌరవించలేని వారు గోరక్షణను ఉద్వేగభరిత అంశంగా మార్చారు. వారికి రాజకీయ అవసరాలకు ప్రజలను రెచ్చగొట్టడం తప్ప, గోరక్షణ విధాన రూపకల్పన పట్ల పట్టింపు లేదు.

# మంత్రికి చెత్త పేరు తెస్తున్న మెప్మా సిబ్బంది

## సభలో మంత్రిని దుమ్మెత్తిపోసిన 18వ వార్డు సంఘ సభ్యులు

## స్థానికంగా ఉండకపోవడం, సమన్వయం కొరవడటంపై కమిషనర్ మీనమేషం

నర్సీపట్నం : టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వరలక్ష్మి తీరుతో రాష్ట్ర మంత్రి అయ్యన్న పాత్రుడి సభలో 18వ వార్డు సంఘ సభ్యులు మంత్రిని దుమ్మెత్తి పోసినంత పని చేశారు. పసుపు కుంకుమ చెక్కులు ఇస్తామని పిలిచి అవమానించడం పై వారు మండిపడ్డారు. తమ వార్డులో మురుగు కాలువలు లేవని, చాలా అధ్వాన్నంగా జీవిస్తున్నామని, మంత్రి చెబుతున్న అభివృద్ధి మా వార్డులో ఎందుకు లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సజావుగా జరిగిన సభలో గందరగోళానికి ప్రధాన కారణం మెప్మా సిబ్బందేనని ఖరాఖండిగా చెప్పవచ్చును. పట్టణంలో తమ ఆర్థిక ఇబ్బందుల వలన 4 గ్రూపులు సకాలంలో రుణాలు చెల్లించలేదు. వీరికి కోర్టు ద్వారా ఒకేసారి చెల్లించి రుణం చెల్లించే అవకాశం ఇచ్చారు.



రిసోర్స్‌పర్శన్‌ను నిలదీస్తున్న విఘ్నేశ్వర సంఘ సభ్యురాలు

గత నెలలోనే వీరు ఐదేసి వేలు చెల్లించి రుణం తీర్చేసారు. వీరందరికి పసుపు కుంకుమ చెక్కులు ప్రభుత్వం విడుదల చేసింది. మంత్రి చేతుల మీదుగా ఇప్పిస్తామని వీరిలో బయపురెడ్డిపాలెం విఘ్నేశ్వర గ్రూపుని సభకు తీసుకొచ్చారు. వీరికి చెక్కులు పంపిణీ జరగకపోవడంపై లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మంత్రి కోఆర్డినేటర్ వరలక్ష్మిపై ఆగ్రహించారు. చెక్కులు ఇవ్వనప్పుడు ఎందుకు రప్పించారు. చెక్కులు చించి పారేయండి అని మండిపడ్డారు. దీనికి ముందు వేదికపై కూడా ఆమెను పలు పర్యాయలు మంత్రి ఆమె వరుస క్రమంలో లబ్ధిదారులను పిలవకపోవడంపై అసహనానికి గురయ్యారు. మంత్రి వెళ్లిన వెంటనే సభలోని సదరు గ్రూపు సభ్యులు రిసోర్సు పర్సన్‌ని చుట్టుముట్టారు. చెక్కు ఇవ్వనప్పుడు ఎందుకు సభకు రప్పించారనే ప్రశ్నకు వారి వద్ద సమాధానం లేదు. దీంతో సభ్యులు మరింత ఆవేశానికి లోనయ్యే తమ వార్డులో మురుగు కాలువల్లేవని, మంత్రి చేసిన అభివృద్ధి తమ వార్డులో చూపాలని డిమాండ్ చేశారు. దీనంతటికీ కారణం కోఆర్డినేటర్‌కి, సిబ్బందికి మధ్య సమన్వయం లేకపోవడమే కారణం. ఈమె స్థానికంగా ఉండకపోవడం, ఆలస్యంగా రావడం వంటి విషయాలు తెలిసిన కింది స్థాయి సిబ్బంది పనితీరులో నాణ్యత కొరవడింది అని తెలియజేసింది. మంత్రి సభలో సంఘటన. తనకేమి సంబంధం లేనట్లు. మున్సిపల్ కమిషనర్ మినమేషాలు లెక్కపెట్టడంపై పలువురు ఆక్షేపిస్తున్నారు.



రిసోర్స్‌పర్శన్‌ను చుట్టుముట్టిన సంఘ సభ్యులు

అటు మున్సిపల్ పాలకవర్గం, ఇటు కమిషనర్ పట్టించుకోకపోతే వీరి వలన జరిగే మేలు కంటే కీడే ఎక్కువని మంత్రి గుర్తిస్తే మంచిదని పలువురు కోరుతున్నారు.

# అభినందన సభలో పాల్గొన్న మళ్ల విజయప్రసాద్



ములగాడ: జీవీఎంసీ 47 వార్డు నక్కవానిపాలెం వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఊరుకుటి శారదాను నియమించినట్లుగా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు దీనిని అనుసరించి స్థానికంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ పాల్గొని ముందుగా శారదకు పుష్పగుచ్చాలు అందించి అభినందలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు శారద కుటుంబ సభ్యులు సుమారు 14 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ లో పనిచేసి ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారు ఈరోజు పార్టీ గుర్తించకపోవడం వల్ల వైఎస్ఆర్ పార్టీ లోకి వచ్చి మహిళలందరూ తరపునుంచి ఆమె అండగా ఉన్నట్లు ఆలోచనతో ఈ పదవులు జారీ చేశారని ఈ ప్రాంత మహిళలందరూ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పార్టీని విజయంలో తీసుకొని రావాలని ఆయన అన్నారు అనంతరం శారద మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఈ నాలుగున్నర సంవత్సరాలలో మా ప్రాంతంలో ప్రజలకు ఎటువంటి అభివృద్ధి ఇప్పటివరకు జరగలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు మాటలు చెప్పుడు మాటలు నమ్మమని మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి రానున్న ఎన్నికల్లో వై ఎస్ ఆర్ సి పి విజయంలో వచ్చేంతవరకు పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు అనంతరం 47 వార్డు యూత్ ప్రెసిడెంట్ కోరాడ రవి వార్డు అధ్యక్షులు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో గాజువాక డిపో నుంచి కోరమండల్ గేటు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు వార్డ్ లో ఉన్న ఆటో డ్రైవర్లు మరియు మహిళలు అందరు శారద కు అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి దాడి సత్యన్నారాయణ పిల్ల కన్నబాబు పిలక రామ్మోహ రెడ్డి జి వి ఎస్ న్ రాజు ముగి సూర్య నారాయణ మళ్ల ధనాలత పత్నిరావు పిలా అనంత్ కోరాడ వాసు గేదెల రమణ ఉరుకుటి శివ సుందర్ రావు అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో జర్నలిస్టులకు ఫించన్ విధానం అమలుచేయాల్సిందే

- త్రీబెడ్ రూమ్ ఇళ్లు తక్షణమే కేటాయించండి
- సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు



విశాఖపట్నం : మహారాష్ట్ర, చండీఘర్‌తో పాటు అనేక ప్రాంతాలలో జర్నలిస్టులకు ఆయా ప్రభుత్వాలు ఫించన్ విధానాన్ని అమలుచేస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా తక్షణమే అర్హులైన జర్నలిస్టులకు ఫించన్ విధానం తేవాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు చేపట్టాలని జర్నలిస్టుల జాతీయ సంఘం (ఎన్.ఎ.జె.) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ వినోద వేదికలో వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇతర రాష్ట్రాలలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా అర్హులైన జర్నలిస్టులను గుర్తించి నెలకు 10 వేలు చొప్పున ఫించన్ విధానం అమలు చేయాల్సిందేనన్నారు. దీనితో పాటు రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు త్రీబెడ్ ఇళ్లు నిర్మించి అందజేయాలని కోరారు. ఇప్పటికే విశాఖ జిల్లాలో హౌసింగ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి తగరపువలసలో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. 2283 కోట్లతో 35799 ఇళ్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని అందులోనే జర్నలిస్టులకు మధురవాడ, కొమ్మాదిలో ప్రత్యేక బ్లాక్‌లు నిర్మించి అందజేస్తారని మంత్రులు హామి ఇచ్చారన్నారు. తక్షణమే ఆ హామీని అమలుచేయాలని కోరారు. దీనితో పాటు ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్సు వంటి

అంశాలకు సంబంధించి కొన్ని లోటుపాట్లు వున్నాయని వాటిని కూడా సరిచేయాలని కోరారు. అనకాపల్లి వేదికగా త్వరలో పెద్దఎత్తున జర్నలిస్టుల సమావేశాన్ని నిర్వహించనున్నట్టు వివరించారు. ఇందులో పలు సమస్యలను గుర్తించి తీర్మాణాలు చేస్తామన్నారు. ఫెడరేషన్ విశాఖ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి. నారాయణ్ మాట్లాడుతూ 5 రోజులు పాటు జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గతంలో సభ్యత్వం కలిగిన జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకోవాలని, లేనివారు కొత్తగా సభ్యత్వాలు పొందాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ప్రధాన సమస్యలను ఇప్పటికే పరిష్కరించగలిగామని, త్రీబెడ్ రూమ్ ఇళ్లను వీలైనంత త్వరగా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు డి. రవికుమార్, మధు, కె. మురళీకృష్ణ జి. శ్రీనివాసరావు, పెద్దఎత్తున జర్నలిస్టులు పాల్గన్నారు.

# పంచాంగం

| మాసం : పుష్య; తిథి : శుక్ల అష్టమి ఉ.10.43; కృత్తిక సా.5.56; ఉ.శే.వ.7.30వ | బుధవారం 13-02 -2019 |
|---|---|

**మేషం** : ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమ నించండి. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. గతంలో మిమ్ములను విమర్శించిన వారే మీ సహాయం అర్థిస్తారు. **వృషభం** : వృత్తి పరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసు కుంటాయి. కొన్ని విషయాల్లో మీరెంత తెలివిగా వ్యవహ రించినా ఫలితాలు భిన్నంగానే ఉంటాయి. **మిథునం** : తలపెట్టిన పనులు వేగ వంతమ వుతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. బ్యాంక్ వ్యవహా రాలలో మెళకవ వహించండి. **కర్కాటకం** : ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయా లను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరు త్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాట వేయండి. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యా లపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. **కన్య** : విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది. **తుల** : రవాణా రంగాలలోని వారికి చికాకులు తప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. **వృశ్చికం** :వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించ వలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత. **ధనుస్సు** : విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. **మకరం** : నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించినను కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. అయినవారితో ఉల్లా సంగా గడుపు తారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **మీనం** : విందు వినోద కార్య క్రమాల్లో పాల్గొంటారు. స్త్రీలు ఇతరులతో మితంగా

# రూ.1.25కోట్లతో నర్సీపట్నంలో మోడల్ శ్మశానం



భారీ మంచినీటి పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

## మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : రూ.1.25కోట్లతో నర్సీపట్నంలో మోడల్ శ్మశానాన్ని ఏర్పాటు చేశామని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వివిధ రూ.142 కోట్ల 76 లక్షలతో పట్టణానికి తాగునీరు అందించే భారీ మంచినీటి పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.23కోట్ల44 లక్షల వ్యయంతో సిఐపి పథకంలో పట్నంలో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్టులు, డ్రైన్ల నిర్మాణం మొదలైన పనులకు శంకుస్థాపన చేశారు. రూ.1కోటి రూపాయలతో ఉత్తర వాహిని వద్ద పార్కు నిర్మాణం, రూ.1 కోటి25 లక్షలతో కొత్తవీధి స్మశాన వాటిక, రూ.3 కోట్ల 75 లక్షలతో మురికినీటిని శుద్ధి పరచే ప్లాంట్ నిర్మాణం, రూ.40 లక్షలతో కాపు కమ్యూనిటీ హాలు, రూ.25 లక్షలతో బిసి కమ్యూనిటీ హాల్‌లకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ రాజమండ్రిలో మోడల్ శ్మశానం ఎంతో బాగుందన్నారు. దీన్ని ఆదర్శంగా తీసుకొని కొత్తవీధి శ్మశానం వద్ద ఈ మోడల్ శ్మశానాన్ని నిర్మించడానికి రూ.1.25 కోట్లు మంజూరు చేశామన్నారు. బలిఘట్టం సత్యనారాయణస్వామి ఆలయం పక్కనే కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. పీనారిపాలెం, కాపువీధుల్లో కళ్యాణ మండపాలు నిర్మిస్తామన్నారు. నర్సీపట్నం టౌన్‌లో ఎన్నడూ లేని విధంగా ఇళ్లు నిర్మించుకుంటున్నామన్నారు. అర్బన్ హౌసింగ్ కింద 2150 మందికి ఇళ్లు మంజూరు అయ్యిందన్నారు.

ఇళ్ల నిర్మాణం చాలా బాగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, ఎంపిపి సుకల రమణమ్మ, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నవరత్నాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

## వైసిపి కన్వీనర్ ఉమాశంకరగణేష్

నాతవరం : వైయస్.జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలను విస్తృతంగా ప్రచారం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ కన్వీనర్ పెట్ల ఉమాశంకరగణేష్ కోరారు. మంగళవారం నాతవరం మండలంలోని పి.జగ్గంపేట, పికె.గూడెం గ్రామాల్లో నవరత్నాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేకూరు తుందన్నారు.



మాట్లాడుతున్న వైసిపి కన్వీనర్ ఉమాశంకరగణేష్

జగన్ అధికారంలోకి వస్తే పింఛన్లు రూ.3వేలు చేస్తారన్నారు. ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జగన్ పథకాలను కాఫీ కొడుతున్నారన్నారు. ఇప్పటికే పింఛన్ రూ.2వేల పథకం కాఫీ కొట్టారన్నారు. నవరత్నాల్లో వైయస్సార్ రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, పింఛన్ల పెంపు, పేదలందరికి ఇళ్లు, జలయజ్ఞం, మద్యపాన నిషేదం, అమ్మఒడి వంటి పథకాలు ఎంతో మేలు చేకూరుతాయన్నారు. రానున్న రోజుల్లో వైయస్.జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు, నాయకులు శెట్టి నూకరాజు, పైల పోతురాజు, పైల సునీల్, సబ్బవరపు వెంకునాయుడు, కోసూరు శివాజీ, గొర్లి వరహాలబాబు, ఎ.నాయుడు, బండారునాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# రావాడలో కల్వర్టుకు శంకుస్థాపన



పరవాడ: రావాడ గ్రామ పంచాయతీలో యస్‌సికాలనీ లో జిల్లా పరిషత్ ఎమ్ జిఎన్ అర్ ఇజియస్ గ్రాంట్ 15 లక్ష లు తో కల్వర్ట్ కు శంకుస్ధాపన జరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా జిల్లాతెలుగుయువతఅర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్నాహజరై ఆయన చేతులు మీదుగా శంకుస్థాపనచేసారు. అనంతరము అయనస్దానికఎమ్మెల్యేబండారు సత్యనారాయణ మూర్తి ,జడ్పిటిసి సభ్యులుపైల జగన్నాధరావు ,ఎంపిపి మాసవరపు అప్పల నాయుడు, ధన్యవాదములుతెలిపారు. ఈ కార్యక్రమము లో కాకర్ల పూడి విజయరామ రాజు ,చుక్క తాతారావు, చెవ్వాకుల అచ్చిబాబు, ఆచంట నరసింగరావు,ద్వారపూడి రమణ బాబు, ముచ్వల అణుకేశ్వరి,మరిశ తులసి, కొత్త పల్లి అప్పారావు, కొత్తపల్లి చంద్ర రావు, ప్రజలు పాల్గొన్నారు.

# యలమంచిలిలో ఘనంగా రథ సప్తమి వేడుకలు



యలమంచిలి, యలమంచిలి పట్టణంలోని మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి దేవాలయంలోను రథసప్తమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో గొల్లకొండపై వెలసిన శ్రీ సూర్యనారాయణమూర్తి దేవాలయంలో ఉదయం 6 గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు ఆచరించారు. పలువురు ప్రముఖులు సూర్య భగవానుని దర్శించుకున్నారు. తులసీ నగర్‌లో రామాలయం వద్ద ఆవు పిడకలపై పాలు మరిగించి ప్రసాదం తయారు చేసి భక్తులకు మొక్క పెసలు పంచారు. పురోహితులు సుబ్రహ్మణ్యం శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వారు జనకీరామ్, సత్యనారాయణ, పెంటయ్య, సమరసత్య సేవా ఫౌండేషన్ వారు పాల్గొన్నారు.

# గేమ్స్ క్రాఫ్ట్‌కు విశేష ఆదరణ

విశాఖపట్నం : ప్రముఖ గేమ్స్ క్రాఫ్ట్ కంపెనీ నిర్వహిస్తున్న గేమింగ్‌కు ఆన్‌లైన్‌లో విశేష ఆదరణ వస్తోందని గేమ్స్‌క్రాఫ్ట్ ప్రతినిధి ఒక ప్రకటనలో అన్నారు. రమ్మీ ఆట వెబ్‌సైట్‌తో పాటు మొబైల్ యాప్‌గా కూడా అందుబాటులో ఉందని తెలిపారు. రమ్మీలో ఆటగాళ్లు గెలుచుకున్న నగదును తక్షణమే విత్‌డ్రా చేసు కునే భద్రతతో కూడి ఉందన్నారు. అన్ని వర్గాల వారికి ఈఆన్‌లైన్ మొబైల్ గేమింగ్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : పురపాలక సంఘం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. మంగళవారం 2వ వార్డు పరిధిలో 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు, కాలువలు నిర్మాణానికి, 20 లక్షల వ్యయంతో పార్కు ప్రహరీగోడ నిర్మాణానికి చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో అన్ని రహదారులకు కొత్తగా రోడ్లు, కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ప్రహరీగోడలను నిర్మించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేలోగా కొత్తగా మంజూరైన పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మరడాపు పార్వతీ, వార్డుకు చెందిన పలువురు ప్రముఖులు, వార్డు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కావలెను
MATHS FACULTY
VI th X th Class
Evining 6 to 8 PM
TPT Colony,
Seethammadhara
Visakhapatnam - 13
9182876798

# టీకాల సంరక్షణకు ప్రత్యేక యాప్

విశాఖపట్నం : టీకాల భద్రత, సంరక్షణకు ఈవిన్ (ఎలక్ట్రానిక్ వాక్సిన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్) విధానము విశాఖపట్నం జిల్లాలో అమల్లోకి వచ్చినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సనపల తిరుపతిరావు తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో 143 శీతలీకరణ కేంద్రాలను నాలుగు గ్రూపులుగా విభజించి మొదటి రెండు గ్రూపులను ఫిబ్రవరి 4,5 తేదీలలో రెండు గ్రూపులకు ఫార్మసిస్టులు, స్టాఫ్‌నర్సులు మరియు సిబ్బందికి కొత్త విధానముపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల సరఫరా నిల్వ విషయములో జాగ్రత్తలు తీసుకునేందుకు యునైటెడ్ నేషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ యాప్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నారు. నిల్వల విషయంలో అప్రమత్తం చేస్తుందన్నారు. దీనికి జిపియస్ అనుసంధానమై వుండడంతో ప్రతి కదలిక తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ఎస్.జీవనరాణి, డా.పి.ఎ.సూర్యనారాయణ, పీఓ డిటిటి మరియు యుఎన్‌డిపి సిబ్బంది అయినటువంటి డా.జాషువా అభిషేక్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ హరికృష్ణ, పీఓఐటి మరియు పావని ఆలేటి విసిసిఎం పాల్గొన్నారు.

# సమన్వయ కమిటీ సభ్యుడిగా ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం : రాష్ట్ర కాంగ్రెస్ సమన్వయ, ఎన్నికల కమిటీ సభ్యుడిగా ద్రోణంరాజు శ్రీనివాసరావు నియమితులయ్యారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాస రావుని జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడిగా ద్రోణంరాజును నియమించారు. కమిటీకి చైర్మన్‌గా ఉమెన్‌చాందిని, కమిటీ సభ్యులుగా సీడీ మయ్యప్పన్, క్రిస్టోఫర్ తిలక్, పీసీసీ అధ్యక్షులు ఎన్ రఘువీరారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి ఎన్ కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కెవీపీ రామచంద్రరావు, టి సుబ్బరామిరెడ్డి, వీరితోపాటు ద్రోణంరాజును కూడా కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఎన్నికల కమిటీకి చైర్మన్‌గా పీసీసీ అధ్యక్షులు ఎన్ రాఘువీరారెడ్డిని నియమిస్తూ సభ్యులుగా సీడీ మయ్యప్పన్, క్రిష్టోఫర్ తిలక్, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు టి సుబ్బరామిరెడ్డి, కేవీపీ రామచంద్రరావు, జేడీ సీలం, ఎంఎం పల్లంరాజు, వీరితోపాటు ద్రోణంరాజు శ్రీనివాసరావును కూడా కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఏఐసీసీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# బిపిఎస్‌ను సద్వినియోగం చేసుకోండి



విజయనగరం : అక్రమ కట్టడాలు, అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలకు అపరాధ రుసుం చెల్లించి, క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం కల్పించిన బిపిఎస్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం బిపిఎస్ అంశంపై టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిల్డర్స్, ఆర్కిటెక్స్ ద్వారా మోసపోయిన బిల్డింగ్ యజమానులు బిపిఎస్ విధానం ద్వారా భవనాలను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. వాస్తు దృష్ట్యా ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవన యజమానులు కూడా బిపిఎస్ విధానం ద్వారా తమ భవనాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. బిపిఎస్ కోసం అప్లికేషన్ పెట్టుకోవడానికి మూడు నెలలు సమయం మాత్రమే ఉందన్నారు. బిపిఎస్ విధానంపై పురపాలక సంఘం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. కటౌట్లు, ఆటోలు ద్వారా బిపిఎస్ విధానాలపై ప్రచారం కల్పిస్తూ అవగాహన కలిగిస్తున్నామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేల ద్వారా అపరాద రుసుము రూ.10వేల రూపాయలు చెల్లించి, అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం టౌన్‌ప్లానింగ్ విభాగంనందు, లైసెన్స్‌డ్ సర్వేయర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానింగ్ ఆఫీసర్ హరిదాసు, టిపిఓ రెహ్మాన్, జనార్ధన్, ఇతర టౌన్‌ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పట్టాలపై వసూలు చేస్తున్న జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలి

## లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎస్.గణపతిరావు

విశాఖపట్నం : ఎల్ఐసీ పాలసీదారులకు బోనస్‌ను పెంచడంతో పాటు, పట్టాలపై వసూలు చేస్తున్న జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలంటూ ఏజెంట్ల న్యాయపరమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎస్.గణపతిరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఎదుట ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాకు చెందిన సంస్థ ఏజెంట్లతో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ అభివృద్ధికి ఏజెంట్లు మూల స్తంభాలని, ఇటువంటి ఏజెంట్‌ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ ఎన్.గణపతిరావు, ప్రెసిడెంట్ బి.తిరుమలరావు, సెక్రటరీ ఎస్.రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ పి.అప్పారావు, జాయింట్ సెక్రటరీ ఐ.శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పి మున్సిపల్ రాష్ట్ర 13వ మహాసభలను జయప్రదం చేయండి



విశాఖపట్నం : ఏ.పి మున్సిపల్ రాష్ట్ర 13వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు మద్దిలపాలెం జోన్ 9వ వార్డులో జనరల్ బాడి సమావేశం జరిగింది.ఈ మీటింగ్ ఉద్దేశించి జి.వి.ఎం.సి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు గారు మాట్లాడుతూ 20 నుండి 23 వరకు మూడు రోజుల పాటు జరిగే మున్సిపల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి 500 వందల మంది ప్రతినిధులు హాజరై రెండు రోజుల పాటు రాష్ట్ర మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తారు.దానికి ముందు రోజు 20 తేదీన జింక్ గేట్ నుండి 10 వేల మందితో ర్యాలీ, అనంతరం లంకా గ్రౌండ్‌లో బహిరంగ సభ. మున్సిపల్ కార్మికులు ఈ యొక్క మహాసభలకు ఆర్థికంగా సహాయ సహకారాలు ఇవ్వాలని, మరియు మున్సిపల్ కార్మికులంతా తమ యొక్క కుటుంబాలతో వచ్చి ఈ ర్యాలీని బహిరంగ సభలను మరియు ఈ యొక్క మహాసభలను జయప్రదం చేయాలని తెలియజేసారు. అలాగే 142 జి.ఓను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసి ఆర్.ఓ. ఎంఎస్ నెం. 96 ప్రకారం డి.ఏ తో కలిపి 16300/-లు మున్సిపల్ కార్మికులకు చెల్లించాలని, లేని యెడల రాష్ట్ర ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు కుమారి, వార్డు కమిటీ మెంబర్లు బి.ఎన్.రాజు, రమణ, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ధనరాజకీయం కాదు : జన రాజకీయం కావాలి

## లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ



విజయనగరం: ఎన్నికల్లో ప్రభుత్వ ధనంతో ప్రలోభాలకు, ఉచితాలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సాగిస్తున్న ధన రాజకీయాలకు వ్యతిరేకంగా లోక్‌సత్తా ప్రత్యామ్నయ రాజకీయానికి ముసాయిదా విడుదల చేసిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ తెలిపారు. ఎనిమిది అంశాలతో ప్రజాభిప్రాయం సేకరించాక ఈ నెల 23న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయిలో మేనుఫెస్టో విడుదల చేస్తామని ఆయన తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన చర్చావేదికలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన గాలికి ఒదిలి అవినీతికి చిరునామాగా మారిపోయాయని దుయ్యబెట్టారు. జన రాజకీయాలు కావాలని ధన రాజ..కీయాలు కాదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కామేశ్వరరావు, సిపిఎం నాయకులు రెడ్డి శంకరరావు, జనసేన ప్రజాసంఘాల ప్రతినిధులు జి.పైడితల్లి, బసవ సూర్యనారాయణ, కామేశ్వరరావు, రామారావు, బోడి ఆదినారాయణ, గొర్లె సూరిబాబు, రాయి పద్మావతి, సిపిపి పార్టీ నాయకలు సత్యం అల్లంశెట్టి నాగభూషణం, గురుప్రసాద్, బి.ఎ.రావు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు మరియు మేకలు ఉచిత నట్టల నివారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సబ్బవరం : ప్రభుత్వ పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలు ఉచిత నట్టల నివారణ శిబిరాన్నీ సద్వినియోగం చేసుకోవాలని సబ్బవరం సహాయ సంచాలకులు సజ్జ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో సబ్బవరం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గొర్రెలు మరియు మేకలు నట్టల నివారణ శిబిరం నిర్వహించారు ఈ ఉచిత శిబిరాన్ని సబ్బ వరం సహాయ సంచాలకులు సజ్జ శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బవరం మండలంలో ఈనెల 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నట్టల నివారణ శిబిరాలు నిర్వహించబడును అని అన్నారు మండలంలో గొర్రెలు 3064 మేకలు 3379 ఉన్నాయన్నారు గొర్రెలు మరియు మేకలు నట్టల మందులతో కడుపులో నుండి పాములు చనిపోయి బరువు పెరుగుతాయని అన్నారు ప్రభుత్వం సంవత్సరానికి రెండు సార్లు ఉచితంగా ఇస్తున్నారు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం గుల్లేపల్లి గ్రామంలో 548 మేకలు 105 గొర్రలుకు నట్టల నివా రణ మందులు వేశారు ఈ కార్యక్రమంలో గుల్లేపల్లి పశువైద్యాధికారి సుజాత పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములగాడ తాసిల్దార్‌కి అభినందన తెలిపిన వెంకటరమణి



ములగాడ : తహసిల్దార్ కార్యాలయానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన వి సుజాత కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తోనంగి వెంకటరమణి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు అనంతరం ఆమె తాసిల్దార్ తో మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థులు ధృవ పత్రాలు విషయంలో జాప్యం జరుగుతున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన గురవుతున్నారని మరియు కొంత మంది పార్టీ నాయకులు పార్టీ పేరు చెప్పుకుంటూ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కొండల సైతం కబ్జాలు చేసి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు స్పందించిన ఎమ్మార్వో ఎటువంటి సమస్యలైన నేరుగా మాకు తెలపవచ్చని వారి సమస్యలను పరిశీలించి తగు న్యాయం చేస్తాం అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ కనక మహాలక్ష్మి వికలాంగుల సంఘం ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల నానాజీ శేఖర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధానంలో ప్రజాసంక్షేమానికి రూ.10లక్షల విరాళం



మాట్లాడుతున్న ఏపి ఉపాధ్యాయ సంఘ ఎమ్మెల్యే అభ్యర్థి జన్నెల బాలకృష్ణ

నర్సీపట్నం : సిపిఎస్ రద్దు, పాఠశాలల విధానాన్ని ఒకే గోడు కింద తేవడంతో పాటు సమాజ శ్రేయస్సుకై పాటుపడటమే ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మిత్ర సంఘాలు బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి జన్నల బాలకృష్ణ తెలిపారు. మంగళవారం నర్సీపట్నం నియోజకవర్గంలో పర్యటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కెజిబివి ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సాయంత్రం వేళ ట్యూటర్స్‌ని ఏర్పాటు చేయాలన్నారు. సెకండ్‌గ్రేడ్ టీచర్స్‌కి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఐటిడిఎ 40జిఓని పునరుద్దరించాలన్నారు. ఇప్పటి వరకూ 989 పాఠశాలలను సందర్శించామన్నారు. ఉమ్మడి కుటుంబం ఆధ్వర్యంలోనే అందరం సేవా తత్పరత కలిగి తాము గృహ నిర్మాణానికి సహాయంలో సహాయం అందించాలన్నారు. తమ కుటుంబం శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం రాజపురం గ్రామంలో 10 సంవత్సరాలుగా సర్పంచ్ పదవితో ప్రజలు తమకు అధికారంలో ఉంచారన్నారు. ఉద్ధానంలో ప్రజా సంక్షేమంకై తమ కుటుంబ సభ్యులంతా కలిసి రూ.10లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బి.నర్సింహమూర్తి(జిల్లా అధ్యక్షులు), జిసిహెచ్. శ్రీనివాసరావు(రాష్ట్ర కార్యదర్శి), సంతోష్ పాల్గొన్నారు.

### రథసప్తమి సందర్భంగా

## సత్యదేవుని సన్నిధిలో సూర్యనమస్కారాలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో మంగళవారం రథసప్తమిని సంద ర్భంగా సూర్య రాధన, సూర్య నమస్కారములు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల కు సత్యదేవుని వార్షిక కళ్యాణ మండపంలో అర్చక స్వాములు శ్రీ సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యక్ష దైవము,ఆరోగ్య ప్రదాత అయిన శ్రీ సూర్య భగవానునికి వివిధ ఆసనములతో ప్రార్దించి నమస్కరించారు.అనంతరం సూర్యభగవానునికి ప్రీతికరమైన క్షిరాన్నం నివేదించిన అనంతరం భక్తులకు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు, ఏసి. ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు, సూప రింటెండెంట్ అనకాపల్లి. ప్రసాద్ దేవస్థానం అధికారులు, సిబ్బంది, పాలకమండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



భీమునిపట్నం : మంగళవారం భీమిలిలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయమునకు సుమారు 75 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు మరియు ఆలయ మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం 334.23 లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల 12 సుమారు కోట్ల తో అదనపుభవనం, పరిపాలన భవనం, క్లాస్ రూములు, వర్క్ షాప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే హుదూద్ లో పడిపోయిన వర్క షాప్ ని స్టీల్ ప్లాంట్ సి ఎస్ ఆర్ నిదులతో సుమారు 22.93 లక్షలతో రిపేర్ చేసిన వర్క్ షాప్ ని మంత్రి వర్యులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కా ల విజయ్ బాబు , డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు , గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు , ఏఎంసీ చె%ర్మన్ కోరాడ నాగభూషణం , యం.పి.పి యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్ , జడ్పీటీసీ ఎస్. అప్పారావు , భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు , మండల పార్టీ అధ్యక్షుడు డిఏఎన్ రాజు , భీమిలి డివిజన్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్ , మాజీ మున్సిపల్ చె%ర్మన్ శైలేందర్ రెడ్డి , పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్ , జెడ్పీటీసీ సభ్యుడు దామోదర రావు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి , పెంటపల్లి యోగీశ్వరావు, గిడుతూరి శ్రీనివాసరావు , శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయము సింగిల్ ట్రస్టీ ప్రధాన అర్చకులు రొంపిచర్ల శింగరాచార్యులు,ఆలయ ఏ.ఓ.ఎన్.వి.ఎల్ శాస్త్రి పాలిటెక్నిక్ పి.వి .శ్రీనివాసరావు కళాశాల సిబ్బంది విద్యార్దినిలు పాల్గొన్నారు.



చీడికాడ మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలం మామిడిపల్లి గ్రామంలో జరిగిన వీరుడు మాంబా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిఎస్ఎన్ ట్రస్ట్ చైర్మన్ సన్యాసినాయుడు గవిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన జిల్లా స్థాయి ఎడ్ల పోటీలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మాజీ సర్పంచ్ కర్రి సత్యం సల్ల మహేష్ లెక్కల సత్యనారాయణ కె.కోటపాడు మాజీ జడ్పిటిసి అప్పలనాయుడు పూడి దేవుడు నాయుడు సేలం రెడ్డి నరేంద్ర బండారు శంకర్ బండారు దాలినాయుడు గణేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### యాత్ర మూవీ విజయంపై వైసీపీ శ్రేనుల్లో సంబరాలు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో స్దానిక వైసీపీ నేతలు ఇటీవల విడుదలైన యాత్ర మూవీ విజయవంతంగా కొనసాగు తున్న సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి వారి అభిమాన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైస్. రాజశేఖరరెడ్డి స్మృతు లను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సరమర్ల.మధు బాబు, రాయి. శ్రీను, నౌడు.శ్రీను, సింగంపల్లి.రాము తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాద భరితంగా విద్యుత్ స్తాంభం



అరకు: అరకులోయ టౌన్ షిప్‌లో గల ఐ.టి.డి.ఎ కాటేజ్ సమీపంలో కరెంట్ స్తాంభం ఏ సమయంలో ఏ క్షణంలో కూలుతుందో అని ఆ దారి వెంట నడిచే పాదచారులు చుట్టుపక్క ల నివాసిలు అరచేతిలో ప్రాణం పెట్టుకొని ఉన్నాం అంటున్నారు. ఈ దారి వెంట పరిసర ప్రాంతల గ్రామాలకు వెళ్ళే ప్రజలు గెడ్డలో వేకువజామున కాల కృత్యాలకై తీర్చుకొనుటకు వెళ్ళు వారు పశు వుల కాపరులు భయంతో ఆందోళన చెందుతూ వెంటనే ఉన్నత విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలి అంటున్నారు.

## ఆంజనేయ స్వామి తీర్ధ మహోత్సవం

**ప్రతి మనిషికి ఆధ్యాత్మకత అవసరం**

**టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయిడు**



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం కొత్త సినిమాహాళ్లు జంక్షన్ వద్ద వెలసి యున్న ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు, కూండ్రపు అప్పారావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు .ఈ సందర్బంగా కూండ్రపు వెంకునాయిడు మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆధ్యాత్మకత అవసరమని దీని వలన మానిసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు .ఆంజనేయ స్వామి తీర్థమహోత్సవం ప్రతి సంవత్సరం మాఘమాసంలో మాఘపౌర్ణమి ముందు మంగళవారం నిర్వహిస్తుంటామన్నారు .ఈ సందర్బంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .స్వామిని దర్శించుకున్నవారిలో హెరిటెజ్ డెయిరి మేనేజర్ కూండ్రపు శేషు తదితరులు ఉన్నారు .అలాగె నాలుగు రోడ్ల కూడలిలో కూడా ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు .

## విద్యార్ధులకు బుక్స్ పంపిణి



భీమునిపట్నం : స్థానిక మునిసిపల్ హై స్కూల్ లో బొండా నరసింహ మూర్తి మనవడిబోండా దక్షిత్ పుట్టిన రోజు సందర్భంగా వంద మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు చేశారు.అనంతరం పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర మీద క్విజ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రదానోపాద్యులు సిహెచ్ సింహాచలం,ఉపాద్యాయులు సుజాత కుమారి,అల్లాడ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గన్నెలలో నిన్ను నమ్మం బాబు.. నమ్మం..




అరకులోయ : మండలం గన్నెల పంచాయితీ పరిసర గ్రామాల్లో అరకులోయ నియోజకవర్గ సమన్వయ కర్త చెట్టి.పాల్గుణ ఆద్వర్యంలో నిన్ను నమ్మం బాబు నమ్మం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త పాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మోసాలను ప్రజలకు మభ్య పెట్టడానికి చెబుతున్నా అభద్దాలను ప్రజలకు వివరించారు. అలాగే వై.ఎస్ జగన్ ప్రకటించిన నవరత్న పథాకాల ఉపయోగాలు గురించి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రజలు జగన్ అన్నని ముఖ్యమంత్రిగా చూడాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొర్రా.గాసి మాజి గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగం.మత్యలింగం జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షుడు కమిడి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలకు 160 మంది హాజరు

భీమునిపట్నం : స్థానిక పండిట్ నెహ్రు నగరపాలిక ఉన్నత పాటశాల లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ చెన్నే వారి హిందీ పరీక్షలైన పరిచయ్.ప్రాదమిక పరీక్షలకు 56 మంది,మద్యమ కు ఏడుగురు,రాష్ట్ర భాషకు 18 మంది,ప్రవేశిక పరీక్షకు 21 మది హాజరు అయ్యారు,అలాగే హయర్ గ్రేడ్ పరిక్షలకు సుమారు 60 మంది విద్యార్ధులు హాజరు అయ్యారని ఆదర్స్ హిందీ ప్రేమి మండలి అద్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు .

పరీక్షలు వ్రాసిన విద్యార్ధిని విద్యార్ధులకు కృష్ణారావు మాస్టర్ సెలవు దినములలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించి వారికి మోడల్ పరీక్షలు నిర్వ హించేవారు.

ఈ శిక్షణలో పండిట్ నెహ్రు నగరపాలిక ఉన్నత పాటశాల హిందీ పండిట్ సత్తి రాజులు కూడా ఈ శిక్షన లో పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

భీమునిపట్నం : భీమిలి మండలం కాపులుప్పాడ పంచాయతీ సోమ్మన్న పాలెం గ్రామంలో వివాహిత అదృశ్యమయిన సంఘటన జరిగింది.

భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాల ప్రకారం రీసు గౌరికి సామన్నపాలెం కి చెందిన సూరితో వివాహం అయింది. వీళ్ళకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా గత ఎనిమిది రోజుల నుండి గౌరి కనబడలేదని భర్త భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన పిర్యాదు మేరకు భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## భీమిలిలో ప్రతీ ఇంటికీ డిజిటల్ డోర్ నెంబర్ ప్లేట్స్



భీమునిపట్నం : భీమిలి జోనల్ కార్యాలయం పరిది లో ఉన్న అన్ని గృహలకు పూర్తి వివరాలతో డిజిటల్ డోర్ నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేస్తున్నామని జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎగువపేట లో డిజిటల్ నెంబర్ ప్లేట్స్ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ ఈ నెంబర్ ప్లేట్లు ను అమరిస్తే ఇంటిలో ఉన్న అందరి వివరాలు తెలుస్తాయని అలాగే ఈ నెంబర్ ప్లేట్ లపై వున్న బార్ కోడ్ ను బట్టి ఇంటి లో వున్న అందరి వివరాలు చిరునామా కూడా తెలుసు కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయం టి.పి.ఎస్ మెహబూబా జాన్,సానిటరీ ఇన్స్పెక్టర్ రవి, మేస్త్రి రవి, దాషా ప్రతినిధులు రవీంద్ర, ఎం.మధు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాడుగు.గణేష్, తదీతరులు పాల్గొన్నారు.

## నగరంలో మా కుటుంబం భాజపా కుటుంబం



విశాఖపట్నం : దేశవ్యాప్తంగా జరుగుతున్న మా కుటుంబం భాజపా కుటుంబం కార్యక్రమంలో భాగంగా ప్రతి కార్యకర్త ఇంటిపై భాజపా జెండా ఎగురవేయాలి అని జాతీయ పార్టీ అధ్యక్షులు అమిత్ షా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పివి చలపతిరావు తన ఇంటి పై జెండా ఎగురవేశారు. ఇదే విధంగా బీజేపీ కార్యకర్తలు అందరు తమ తమ ఇళ్లపై జెండాలు ఎగురవేసి పార్టీ పై తమకున్న అభిమానాన్ని తెలియచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పివిఎన్ మాధవ్, శ్రీకాకుళం జిల్లా ఇంచార్జి ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, యువమోర్చ జాతీయ కార్యదర్శి సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సుబ్బరామిరెడ్డి, ఎన్ విజయానంద రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి ఎం రవీంద్ర, జె. దామోదర్ యాదవ్, నగర ఉపాధ్యక్షులు ఎస్. శాంతారావు మరియు భాజపా కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ పొందిన వారికీ సర్టిఫికెట్‌లను పంపిణ



భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సేవలలో ముందు ఉంటారనీ విశాఖ సర్వశిక్షా అభియాన్ పి.ఓ విశ్వనాద. సన్యాసిరావు అన్నారు. కలిగొట్ల శ్రీదేవి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆ న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలలో ముందు ఉన్నారని అన్నా రు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్,కంప్యూటర్ శిక్షణ పొందిన 30మందికి సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు.అంతే కాకుండా 20మంది అనాద మహిళలకు చీరలులగే క్రికేట్ కిట్టు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ కమ్ మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి డైరెక్టర్లు కె.ఎస్.ఎన్.మూర్తి, కె,బానోజీరావు. కె.శ్రీనివాస్, వుయ్ కేర్ యు స్వచ్ఛంద సేవా సంస్థ కో ఆర్డినేటర్ వెంపాడ.శ్రీనివాసరెడ్డి, ట్రస్ట్ సభ్యులు నాగిరెడ్డి. ప్రసాద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య దేశ ప్రగతికి దోహదం

## గీతం ఉన్నత విద్యా సదస్సులో అధ్యక్షుడు శ్రీభరత్



సాగర్‌నగర్ : దేశం, సమాజం ఉన్నతంగా ఉండాలంటే విద్యాలయాలలో విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని గీతం విద్యా సంస్థల అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. "ప్రపంచ గమ్యం ఉన్నత విద్యా రంగంలో విలువలు" అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆద్వర్యంలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఆర్థిక అసమానతల కారణంగా దేశం గూర్చి ఆలోచించే వారి సంఖ్య కనుమరుగవుతోందని, వ్యక్తిగత ప్రయోజనాలు ముందు వరుసలో నిలుస్తున్నాయన్నారు. సమాజం విలువలను పాటించాలని భావించే ముందు వ్యక్తిగతంగా ఎలాంటి విలువలను అనుసరిస్తున్నామో సమిక్షించుకోవాలన్నారు. విద్యతో పాటు విలువల ద్వారా కలిగే ప్రయోజనాన్ని విద్యార్థులకు తెలియజెప్పడం ద్వారా గీతం విశ్వవిద్యాలయం సమాజానికి విలువలతో కూడిన యువతను అందించవచ్చునన్నారు.సాంకేతిక ప్రగతి, సోషల్ మిడియా పై అతిగా ఆధారపడటం మంచిదికాదని ఆయన సూచించారు. విద్యార్థులకు, అద్యాపకులకు మద్య సంబంధాలు సాంకేతికత కారణంగా దెబ్బతినకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు విలువలు గూర్చి భోదించాల్సింది గురుస్థానంలో ఉన్నవారేనని పేర్కొన్నారు.

గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యారంగం ఎప్పుడు సమాజంతో అనుసంధానం అవుతుందని విలువలను బోధించడం అంటే సమాజాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమేన న్నారు. సమాజం, వ్యక్తులు వేరు కాదని, విద్యావిలువలు ద్వారా సమాజం ఉన్నత వ్యక్తులతో నిండుతుందన్నారు. విలువలతో కూడిన విద్య సమాజ ప్రగతికి దోహదపడగలదన్నారు. జేమ్స్ మేడిసన్ విశ్వవిద్యాలయం (యు.ఎస్.ఎ) ప్రొఫెసర్ సుశీల్ మిట్టల్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య మానవ సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. సమానత్వం,విలువలు పాటించడం ప్రతి సమాజానికి అవసరమని పేర్కొన్నారు. భగవద్గీత చెప్పినంతగా విలువల గూర్చి మరే ఇతర గ్రంధాలలోను లభించదన్నారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫె సర్ ఎమ్.గంగాధరరావు, సంయుక్త కార్యదర్శి ఎమ్.భరద్వాజ్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితారావు, డాక్టర్ గౌతమ్ రావు, ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఎస్.గణపతి, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ బి.నళిని డాక్టర్ రోజిట్టా పాల్గొన్నారు.

# దుర్గంధంలో 'దక్షిణ'ం

## కనుమరుగౌతున్న శతాబ్దాల చరిత్ర

## ప్రజాసేవ మరిచి స్వప్రయోజనాలకే ప్రాకులాడుతున్న పాలకులు

## పాతనగరంపై పాలకులు శీతకన్ను

## పాత నగరాన్ని కొత్తపుంతలు తొక్కిస్తా..

## రావాలి జగన్.. కావాలి జగన్..లో డా. పైడి వెంకటరమణ మూర్తి





వన్‌టౌన్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందని, కాలుష్యం, అపరిశుభ్రత మధ్య దుర్గంధంలో దక్షిణం ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో గడప గడపకూ జగనన్న నవరత్నాల ప్రచారంలో భాగంగా 24వ వార్డులో వార్డు అధ్యక్షుడు ఎస్. సన్యాసిరావు ఆధ్వర్యంలో 126, 127, 128 బూత్ నెంబర్లలో పంజా జంక్షన్, బుక్కావారి వీధి, కాదంబరీ వీధి, చెంగలరావుపేట తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలపై విస్తృత ప్రచారం కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీవీ రమణ మూర్తి మాట్లాడుతూ విశాఖపట్నం అనగానే అతి పురాతనమైన కట్టడాలకు దశాబ్దాల చరిత్ర కలిగిన (పాతనగరం) దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఈ ప్రాంతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా.. ఎంతమంది ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్నా పాతనగరం మరింత పాతగానే తయారవుతోందే తప్ప అభివృద్ధిపథంలో వీటి రూపురేఖలను మార్చే నాధుడే



కరువయ్యాడని డాక్టర్ పీవీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పాలకులు ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే ప్రాకులాడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గం పరిధిలో ఏ ప్రాంతానికి వెళ్లినా తీవ్రమైన కాలుష్యం, దుర్గంధ భరితమైన ప్రాంతాలే తప్ప మచ్చుకైనా అభివృద్ధి జాడ కానరావడం లేదని వాపోయారు. స్థానిక ప్రజాప్రతినిధి సొంత వ్యాపారాలు, ప్రతీ అభివృద్ధిపనిలో కాసుల కక్కుర్తే కనిపిస్తోంది తప్ప అభివృద్ధి పనులు కనపడడం లేదని ఎద్దేవా చేశారు.

### పాత నగరాన్ని కొత్తపుంతలు తొక్కిస్తా..

ప్రజల సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మీ అందరి దీవెనలతో జగనన్న ముఖ్యమంత్రి అయిననాడే పాతనగరంలో కొత్త వెలుగులు ప్రసరిస్తాయని డా. పైడి వెంకట రమణ మూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలో ఉన్న సమస్యలను పూర్తిగా అవగతం చేసుకున్న వ్యక్తులలో తానూ ఒకడినని, మహానగరానికి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా తాను బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యంగా.. ఈ ప్రాంతంలోనే ఆరోగ్యానికి పెద్దపీట వేశామని డా. పీవీఆర్ తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని రకాల ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని వాటి నిర్మూలనకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో తాను ఈ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నానని, మీ అందరి దీవెనలు, ఆదరాభిమానాలు నాపై ఉంచి ప్రజా సేవ చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఇంటింటికీ వెళ్లి డా. పీవీఆర్ స్థానికులను కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షరీఫ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ బోని దేవ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, మాజీ వార్డు ప్రెసిడెంట్ నాని, మారోజు శ్రీను, గురజాపు రవి, పి. బాబ్జి, సారిపిల్లి రాజు, వల్లీ శ్రీను, కె. సురేష్, పి. ప్రసాద్, సతీష్, వార్డు మహిళా ప్రెసిడెంట్ శేషారత్నం, మహిళా ఇన్‌ఛార్జి సారిపల్లి అరుణ మరియు అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను విన్నాను.. నేనున్నాను..



ఓవైపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ అధికాంలోకి వస్తే నవరత్నాలు ద్వారా ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో విపులంగా వివరిస్తూ.. మరోవైపు వైద్యునిగా అనారోగ్య బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటూ ఆరోగ్యపరంగా నేనున్నానంటూ తన (కళా) ఆసుపత్రిలో ఉచితంగా వైద్యాన్ని అందిస్తానని వారికి హామీ ఇస్తున్న డాక్టర్ పీవీఆర్



*పశ్చిమ నియోజకవర్గములో గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి కార్యక్రమాలును ఈ 5సంలో తనదైన శైలిలో అభివృద్ధి చేసి,ప్రజల మన్ననలు పొందిన మన గణబాబు ఆ కార్యక్రమా లన్నిటిని ది బెస్ట్...వైజాగ్ వెస్ట్ అనే పుస్తకంను రూపొందించి, ఆపుస్తకమును మంత్రివర్యులు నారా లోకేష్ ఢిల్లీలో అవిస్కరించి, గణబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రావణ్ సత్యనారాయణ మొదలగున్నవారు పాల్గునారు.*



*వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో నూతన నియమాకాలు*

*వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ సిటీ సేవాదళ్ విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమితులు అయిన సందర్భంగా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త సత్యనారాయణ గారిని మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పి.చంద్రశేఖర్,మరియు కె.పి.రత్నాకర్, పి.సునీత, కె.రమణమ్మ, ప్రసాద్, తదితరులు కలిశారు.*



*జనసేన విశాఖఉత్తర నియోజకవర్గ నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో స్థానిక 33వ వార్డు వెంకటేశ్వర కాలనీలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లడుతూ సదస్సులో పాల్గొన్న మహిళలు అందరూ కూడ మోసపూరిత హామీలకు మేము మోసపోయాము ఈసారి మోసపోయే పని లేదు ఖచ్చితంగా సరైన నిర్ణయం తీసుకున్నాము .అవినీతిపార్టీలకు చోటివ్వము .జనసేనను బలపరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈసదస్సులో ఉప్రశీ, త్రివేణి ,సంధ్య ,సర్వాణి, వంశీసుధ , కిరణ్, సౌజన్య, దుర్గ, కళ ,లక్ష్మి నాగమణి, సూర్యకుమారి ,ప్రమీల పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.*

## వాహనదారులకు జైలు శిక్ష రోడ్డు ప్రమాదాలు మరియు మృతుల శాతం తగ్గించాలి

## స్పీడ్ బ్రేకర్లు, సైనేజ్ బోర్డులను తక్షణ ఏర్పాటు గావించాలి



విశాఖపట్నంః జిల్లాలోని రోడ్లన్నీ భద్రతా రహదారులుగా తీర్చిదిద్దాలని సంబందిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆద్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే విశాఖ జిల్లా రోడ్డు ప్రమాదాలు మరియు మృతుల శాతం అగ్రస్థానంలో ఉందని ఈ రేటును తగ్గించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందన్నారు. అదే విధంగా ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువగా హెల్మెట్ ధరించనివారే మృతిచెందుతున్నారని కావున హెల్మెట్ ధరించని వాహనదారులకు జైల్ శిక్ష విధించే విదంగా కఠిన చర్యలు చేపట్టాల్సిందిగా పోలీసు అధికారులకు స్పష్టం చేసారు..

రహదారి భద్రత అనేది ఎంతో ప్రధానమైనదని, దానికి ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసుల బాధ్యత ఎక్కువ గా వున్నదని వారు ఎప్పటికప్పుడు రోడ్ల పరిస్థితులను పరిశీలించి జిపియస్ ద్వారా బ్లాక్ స్పాట్స్, గతుకులు, తదితరాలను ఫొటోలు, జియోటాగ్ చేసి ఇంజనీరింగ్ శాఖకు తెలియ జేయాల్సి ఉంటుందన్నారు. జాతీయ రహదారులలో సైనేజ్ బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్స్ ను ఏర్పాటుచేయాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వియంఆర్డిఎ ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లకు వాహన పార్కింగ్ కు సంబందించి పనులను చేపట్టినది లేనిది అడిగి తెలసుకున్నారు రోడ్డు ప్రమాదాల కారణాలను తెలుసుకునేందుకు ముగ్గురితో వేసిన సబ్ కమిటీ చేసిన ఆడిట్ రిపోర్టును పరిశీలించారు. ఆశీలమెట్ట ,సంపత్ వినాయక్ గుడి, గాజువాక ప్రాంతాలలో. ఆయా పాఠశాలల ఉదయం సాయంత్రం వేళల సమయాల మార్పుల పై ఒక్కొక్క పాఠశాలకు ఒక్కొక్క సమయాన్ని కేటాయించినది లేనిది వివరాలను జిల్లా విద్యాశాఖాధికారిని అడిగి తెలుసుకున్నారు. విధ్యార్థులకు రహదారి భద్రతా, ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్ , సింబల్స్ జీబ్రామార్కులు, తదితరాలపై అవగాహన ఏర్పాటు పై ఆరా తీసారు.. ఉప రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు పవరపాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో జనవరి 2019 మాసంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, వాటి నివారణకు తీసుకుంటున్న రహదారీ భద్రత చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ఏ.సి.పి.యం ఆర్ కె.రాజు నేషనల్ హైవేస్ పిడి వెంకటరత్నం, విద్య, వైద్యఆరోగ్యం, ట్రాన్స్కో, ఆర్టిసి, వియంఆర్డిఎ, రవాణా, ఎక్సైజ్, రోడ్లు,భవనాలు, పంచాయితీరాజ్, జి.వి.ఎం.సి. అధికారులు స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిదులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



*ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంపత్ వినాయక పార్వతి విశ్వేశ్వర వార్షికోత్సవాలు*

*35 వార్డు తిక్కవానిపాలెం లో గల శ్రీ శ్రీ శ్రీ సంపత్ వినాయక పార్వతి విశ్వేశ్వర ఆలయం 19 వ వార్షికోత్సవ ఈ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తో పాటు 35 వార్డు వై కా పా అధ్యక్షులు కటుమురి సతీష్, సేనాపతి అప్పారావు,వై.సిద్దార్థ రాజు,యస్.ఎ.స్వామి,జి.కృపా,శంకర్, నల్ల బాబు, సూర్యారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.*

# దుర్గంధంలో 'దక్షిణ'ం



## కనుమరుగౌతున్న శతాబ్దాల చరిత్ర

## ప్రజాసేవ మరిచి స్వప్రయోజనాలకే ప్రాకులాడుతున్న పాలకులు

## పాతనగరంపై పాలకులు శీతకన్ను

## పాత నగరాన్ని కొత్తపుంతలు తొక్కిస్తా..

## రావాలి జగన్.. కావాలి జగన్..లో డా. పైడి వెంకటరమణ మూర్తి





వన్‌టౌన్ : విశాఖ దక్షిణ నియోజకవర్గం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందని, కాలుష్యం, అపరిశుభ్రత మధ్య దుర్గంధంలో దక్షిణం ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో గడప గడపకూ జగనన్న నవరత్నాల ప్రచారంలో భాగంగా 24వ వార్డులో వార్డు అధ్యక్షుడు ఎస్. సన్యాసిరావు ఆధ్వర్యంలో 126, 127, 128 బూత్ నెంబర్లలో పంజా జంక్షన్, బుక్కావారి వీధి, కాదంబరీ వీధి, చెంగలరావుపేట తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి గడప గడపకూ వెళ్లి జగనన్న నవరత్నాలపై విస్తృత ప్రచారం కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీవీ రమణ మూర్తి మాట్లాడుతూ విశాఖపట్నం అనగానే అతి పురాతనమైన కట్టడాలకు దశాబ్దాల చరిత్ర కలిగిన (పాతనగరం) దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఈ ప్రాంతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా.. ఎంతమంది ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తున్నా పాతనగరం మరింత పాతగానే తయారవుతోందే తప్ప అభివృద్ధిపథంలో వీటి రూపురేఖలను మార్చే నాధుడే కరువయ్యాడని డాక్టర్ పీవీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి పాలకులు ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రాకులాడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గం పరిధిలో ఏ ప్రాంతానికి వెళ్లినా తీవ్రమైన కాలుష్యం, దుర్గంధ భరితమైన ప్రాంతాలే తప్ప మచ్చుకైనా అభివృద్ధి జాడ కానరావడం లేదని వాపోయారు. స్థానిక ప్రజాప్రతినిధి సొంత వ్యాపారాలు, ప్రతీ అభివృద్ధిపనిలో కాసుల కక్కుర్తే కనిపిస్తోంది తప్ప అభివృద్ధి పనులు కనపడడం లేదని ఎద్దేవా చేశారు.

### పాత నగరాన్ని కొత్తపుంతలు తొక్కిస్తా..

ప్రజల సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మీ అందరి దీవెనలతో జగనన్న ముఖ్యమంత్రి అయిననాడే పాతనగరంలో కొత్త వెలుగులు ప్రసరిస్తాయని డా. పైడి వెంకట రమణ మూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలో ఉన్న సమస్యలను పూర్తిగా అవగతం చేసుకున్న వ్యక్తులలో తానూ ఒకడినని, మహానగరానికి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా తాను బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యంగా.. ఈ ప్రాంతంలోనే ఆరోగ్యానికి పెద్దపీట వేశామని డా. పీవీఆర్ తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని రకాల ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుని వాటి నిర్మూలనకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో తాను ఈ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నానని, మీ అందరి దీవెనలు, ఆదరాభిమానాలు నాపై ఉంచి ప్రజా సేవ చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఇంటింటికీ వెళ్లి డా. పీవీఆర్ స్థానికులను కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షరీఫ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ బోని దేవ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, మాజీ వార్డు ప్రెసిడెంట్ నాని, మారోజు శ్రీను, గురజాపు రవి, పి. బాబ్జి, సారిపిల్లి రాజు, వల్లీ శ్రీను, కె. సురేష్, పి. ప్రసాద్, సతీష్, వార్డు మహిళా ప్రెసిడెంట్ శేషారత్నం, మహిళా ఇన్‌ఛార్జి సారిపల్లి అరుణ మరియు అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేను విన్నాను.. నేనున్నాను..



ఓవైపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ అధికాంలోకి వస్తే నవరత్నాలు ద్వారా ప్రజలకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో విపులంగా వివరిస్తూ.. మరోవైపు వైద్యునిగా అనారోగ్య బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటూ ఆరోగ్యపరంగా నేనున్నానంటూ తన (కళా) ఆసుపత్రిలో ఉచితంగా వైద్యాన్ని అందిస్తానని వారికి హామీ ఇస్తున్న
డాక్టర్ పీవీఆర్



*పశ్చిమ నియోజకవర్గములో గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి కార్యక్రమాలును ఈ 5సంలో తనదైన శైలిలో అభివృద్ధి చేసి,ప్రజల మన్ననలు పొందిన మన గణబాబు ఆ కార్యక్రమా లన్నిటిని ది బెస్ట్...వైజాగ్ వెస్ట్ అనే పుస్తకంను రూపొందించి, ఆపుస్తకమును మంత్రివర్యులు నారా లోకేష్ ఢిల్లీలో అవిష్కరించి, గణబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రావణ్ సత్యనారాయణ మొదలగున్నవారు పాల్గునారు.*



*వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో నూతన నియమాకాలు*
*వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ సిటీ సేవాదళ్ విభాగం జాయింట్ సెక్రెటరీగా నియమితులు అయిన సందర్భంగా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త సత్యనారాయణ గారిని మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన పి.చంద్రశేఖర్,మరియు కె.పి.రత్నాకర్, పి.సునీత, కె.రమణమ్మ, ప్రసాద్, తదితరులు కలిశారు.*



*జనసేన విశాఖఉత్తర నియోజకవర్గ నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో స్థానిక 33వ వార్డు వెంకటేశ్వర కాలనీలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లడుతూ సదస్సులో పాల్గొన్న మహిళలు అందరూ కూడ మోసపూరిత హామీలకు మేము మోసపోయాము ఈసారి మోసపోయే పని లేదు ఖచ్చితంగా సరైన నిర్ణయం తీసుకున్నాము .అవినీతిపార్టీలకు చోటివ్వము .జనసేనను బలపరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈసదస్సులో ఉప్రశీ, త్రివేణి ,సంధ్య ,సర్వాణి, వంశీసుధ , కిరణ్, సౌజన్య, దుర్గ, కళ ,లక్ష్మి నాగమణి, సూర్యకుమారి ,ప్రమీల పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.*

## వాహనదారులకు జైలు శిక్ష రోడ్డు ప్రమాదాలు మరియు మృతుల శాతం తగ్గించాలి

## స్పీడ్ బ్రేకర్లు, సైనేజ్ బోర్డులను తక్షణ ఏర్పాటు గావించాలి



విశాఖపట్నంః జిల్లాలోని రోడ్లన్నీ భద్రతా రహదారులుగా తీర్చిదిద్దాలని సంబందిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆద్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే విశాఖ జిల్లా రోడ్డు ప్రమాదాలు మరియు మృతుల శాతం అగ్రస్థానంలో ఉందని ఈ రేటును తగ్గించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందన్నారు. అదే విధంగా ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువగా హెల్మెట్ ధరించనివారే మృతిచెందుతున్నారని కావున హెల్మెట్ ధరించని వాహనదారులకు జైల్ శిక్ష విధించే విదంగా కఠిన చర్యలు చేపట్టాల్సిందిగా పోలీసు అధికారులకు స్పష్టం చేసారు..

రహదారి భద్రత అనేది ఎంతో ప్రధానమైనదని, దానికి ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసుల బాధ్యత ఎక్కువ గా వున్నదని వారు ఎప్పటికప్పుడు రోడ్ల పరిస్థితులను పరిశీలించి జిపియస్ ద్వారా బ్లాక్ స్పాట్స్, గతుకులు, తదితరాలను ఫొటోలు, జియోటాగ్ చేసి ఇంజనీరింగ్ శాఖకు తెలియ జేయాల్సి ఉంటుందన్నారు. జాతీయ రహదారులలో సైనేజ్ బోర్డులు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్స్ ను ఏర్పాటుచేయాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వియంఆర్డిఎ ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లకు వాహన పార్కింగ్ కు సంబందించి పనులను చేపట్టినది లేనిది అడిగి తెలసుకున్నారు రోడ్డు ప్రమాదాల కారణాలను తెలుసుకునేందుకు ముగ్గురితో వేసిన సబ్ కమిటీ చేసిన ఆడిట్ రిపోర్టును పరిశీలించారు. ఆశీలమెట్ట ,సంపత్ వినాయక్ గుడి, గాజువాక ప్రాంతాలలో. ఆయా పాఠశాలల ఉదయం సాయంత్రం వేళల సమయాల మార్పుల పై ఒక్కొక్క పాఠశాలకు ఒక్కొక్క సమయాన్ని కేటాయించినది లేనిది వివరాలను జిల్లా విద్యాశాఖాధికారిని అడిగి తెలుసుకున్నారు. విధ్యార్థులకు రహదారి భద్రతా, ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్ , సింబల్స్ జీబ్రామార్కులు, తదితరాలపై అవగాహన ఏర్పాటు పై ఆరా తీసారు.. ఉప రవాణా కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు పవరపాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో జనవరి 2019 మాసంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, వాటి నివారణకు తీసుకుంటున్న రహదారీ భద్రత చర్యలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ఏ.సి.పి.యం ఆర్ కె.రాజు నేషనల్ హైవేస్ పిడి వెంకటరత్నం, విద్య, వైద్యఆరోగ్యం, ట్రాన్స్కొ, ఆర్టిసి, వియంఆర్డిఎ, రవాణా, ఎక్సైజ్, రోడ్లు,భవనాలు, పంచాయితీరాజ్, జి.వి.ఎం.సి. అధికారులు స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిదులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



*ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంపత్ వినాయక పార్వతి విశ్వేశ్వర వార్షికోత్సవాలు*
*35 వార్డు తిక్కవానిపాలెం లో గల శ్రీ శ్రీ శ్రీ సంపత్ వినాయక పార్వతి విశ్వేశ్వర ఆలయం 19 వ వార్షికోత్సవ ఈ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తో పాటు 35 వార్డు వై కా పా అధ్యక్షులు కటుమురి సతీష్, సేనాపతి అప్పారావు,వై.సిద్ధార్థ రాజు,యస్.ఎ.స్వామి,జి.కృపా,శంకర్, నల్ల బాబు, సూర్యారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.*

# సుబ్రహ్మణ్య కల్యాణంతో సుఖసంతోషాలు, సౌభాగ్యాలు

- సమస్త గ్రహదోష నివారణకు స్వామి పూజ అవశ్యం
- వైభవంగా మూడోరోజు అష్టబంధన, మహాకుంభాభిషేకం
- శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి





విశాఖపట్నం: షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి సమక్షంలో ఉత్తరపీఠాధిపతి బాలస్వామి అద్వర్యంలో మంగళవారం అష్టబంధన మహాకుంభాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహింపబడింది. ఉదయం గోపూజతో ప్రారంభమైన కార్యక్రమాలు గురువందనం, సౌభాగ్యసూక్త పారాయణ, యజ్ఞశాలలో ప్రాఃతకాల అర్చన, జప, హెూమాదులతో పాటుగా పునఃప్రతిష్టా విగ్రహాలకు నవనీత, సుగంధ ద్రవ్య, అష్టోత్తరశత అధివాసములు నిర్వహించారు. వీటితో పాటుగా పీఠప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ వల్లీదేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి స్వామిజీ స్వయంగా విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమాలలో భాగంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి రథోత్సవం పీఠం యొక్క తూర్పు ద్వారం నుండి శ్రీచరణులు ప్రారంభించారు. ప్రధాన రహదారి మీదుగా సాగిన ఈ రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి పారవశ్యముతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి స్తుతిస్తూ అంగరంగ వైభవంగా,



రకరకాల కళాకారులు నృత్యాలతో, వివిధ రకాలైన వాయిద్యాలతో, బాణసంచాలతో జరిగిన ఈ రథోత్సవం పీఠం యొక్క ముఖం ద్వారం వద్ద తారకేశ్వ రుని వధతో ఊరేగింపు ముగిసింది. అనంతరం శ్రీ వల్లీదేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి కళ్యాణ మహెూత్సవాన్ని వేదపండితులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భముగా శ్రీచరణులు అనుగ్రహ భాషణం చేస్తూ సుబ్రహ్మణ్య స్వామి అంటే భక్తులకు ఎంతో నమ్మకం. కోరిన కోర్కెలు తీర్చేవాడని, గ్రహదోషాలు పారద్రోలే వాడని భక్తులందరికీ విశ్వాసం. అలాంటి స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న వారందరకీ సుఖసంతోషాలు, సకల సౌభాగ్యాలు కలుగుతాయని తెలియజేసారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలను ట్రస్టీలు డి.నరసింహా రెడ్డి, ఎన్. సుబ్బరావు, ఎల్. శరత్ బాబు, ఆర్.శ్రీనివాస్, చాగంటి ప్రకాశ రావు, ధర్మాధికారి కామేశ్వర శర్మ మరియు శ్రీ శారదాపీఠం తూర్పు గోదావరి కన్వీనర్ చాగంటి సూరిబాబు తదితరులు పర్యవేక్షించారు.



## అంగరంగ వైభవంగా రధసప్తమి వేడుకలు

శ్రీకాకుళం: రధసప్తమి వేడుకలు సందర్బంగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం అర్ధరాత్రి నుంచి రధ సప్తమి వేడుకలు ఆంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, తదితర అర్చకులు క్షీరాభిషేక సేవలు ప్రారంభించారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ ఉప కమీషనర్, ఎన్.వి. ఎస్.ఎన్. మూర్తి, ఆలయ కార్య నిర్వాహణ ఆధికారి పుష్పనాధం, ధర్మ కర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఆర్డీఓ ఎం.వి. రమణ, పట్టు వస్త్రాలను సమర్పించారు. రెడ్ క్రాస్, సత్యసాయి సేవాసమితి, వాసవి సంస్థ తదితర స్వచ్ఛంద సంస్థలు, నగరపాలక సంస్థ, ఆలయ అధికారులు భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించారు. అదనపు ఎస్.పి. టి. పనసారెడ్డి, రెవెన్యూ డివిజనల్ ఆధికారి ఎం.వి. రమణ ఆలయం వద్దనే ఉండి స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు. జెసి చక్రధరబాబూ పర్యవేక్షించారు. ఆర్ధరాత్రి నుంచి జిల్లా కలెక్టర్ ఎం. రామారావు దంపతులు, సంయుక్త కలెక్టర్ కె.వి.ఎన్. చక్రదరబాబు దంపతులు, శ్రీకాకుళం శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సతీమణి మాధవి, శ్రకాకుళం పార్లమెంటు సభ్యులు రామ్మోహన్ నాయుడు తల్లి విజయకుమారి, సతీమణి శ్రావ్య, ప్రభుత్వ విప్ కూన రవికుమార్ కుటుంబ సభ్యులు, గౌతు శ్యామసుందర శివాజి కుమార్తె గౌతు శిరీష కుటుంబ సభ్యులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పధక సంచాలకులు ఎ. కల్యాణ చక్రవర్తి, నగర పాలక సంస్థ కమీషనర్ ఆర్. శ్రీరాములు నాయుడు, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు కుటుంబ సభ్యులు, తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, అనధికారులు ఇతర ప్రముఖులు, స్వామివారి నిజరూప దర్శనం చేసారు.

## శ్రీ సూర్యభగవానుని విగ్రహావిష్కరణ

సింహాచలం :శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారి క ృష్ణాపురం గోశాలలో శ్రీ సూర్యభగవానుని విగ్రహం రథసప్తమి పురష్కరించుకొని మంగళవారంనాడు ఘనంగా ఆవిష్కరించారు

విగ్రహ ఆవిష్కరణ సంధర్భంగా ఉదయం నుండే వైదికులు వేదమంత్రార్చనలు, వేదఘోష నడుమ సూర్యభగవానుని విగ్రహానికి పంచామ ృత అభిషేకములు, ప్రత్యేక పూజలు. యజ్ఞ యాగాదుల నడుమ ఘనంగా నిర్వహించారు. సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ దంపతులు పూజలో పాల్గొని స్వామివారి తీర్ధప్రసాదములు స్వీకరించారు. మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలుచేశారు. అయన వెంట భీమిలి నియోజకవర్గ ఇంచార్జి చిక్కాల విజయబాబు, టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్, కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి స్వామి, ఇతర టీడీపీ నాయకులు దేవస్థానం అధికారులు, భక్తులు భారీఎత్తున్న పాల్గొని సూర్యభగవానుని తీర్ధప్రసాదములు స్వీకరించారు .



## పింఛను పెంపుపై హర్షాతిరేకాలు

విశాఖపట్నం: కె.వి. మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాకారులకు పెన్షన్ పెంపుపై ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు రూ. 3.000, డప్పు కళాకారులకు రూ. 4.000లు పింఛను పెంపు కళాకారుల అభ్యున్నతికి ఆర్థిక తోడ్పాటు శుభ పరిణామమని అన్నారు. ఇంకా చాలామంది పింఛను పొందే పేద కళాఖారులకు సరైన మార్గదర్శకాలు జిల్లా డిపిఆర్ఓ ద్వారా పత్రికాముఖంగా తెలిపిన అనేకమంది పేద కళాకారులకు ఆర్థికంగా చేయూత నిస్తారని ముఖ్యమంత్రిని వేడుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శివప్రసాద్, నిర్వాహక కార్యదర్శి వర్రె నాంచారయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మెట్రో రైలు ప్రాజెక్టు గురించి అధికారులకు వివరిస్తున్న విశాఖ జిల్లా కలెక్టర్ భాస్కర్

## మెట్రో నివేదిక 15 రోజుల్లో సమర్పించండి

విశాఖపట్నం : విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణాలకు సంబందించి ప్రవేట్, ప్రభుత్వ భూముల వివరాలతో కూడిన నివేదికను 15 రోజుల్లో ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో మెట్రో రైలు ప్రాజెక్టు పై సమీక్షించారు. గాజువాక - కొమ్మాది, గురుద్వారా - పాతపోస్టు ఆఫీసు, తాడి చెట్లపాలెం - చినవాల్తేరు లకు సుమారు 42 కిలో మీటర్లు పొడవున ఈ ప్రాజెక్టును నిర్మించనున్న నేపద్యంలో సంబంధిత భూముల వివరాలను సర్వే చేసి గుర్తించిన భూములలో పెగ్ మార్కింగ్ చేసి సరిహద్దు రాళ్లను వేయాలన్నారు.

ఈ ప్రాజెక్టులో రెవెన్యూ, రైల్వే, స్పోర్ట్స్, టూరిజం, ఎన్ హెచ్ , ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులతో ప్రతి 15 రోజుల ఒక సారి ప్రాజెక్టు పనుల తీరు తెన్నులపై సమీక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో మెట్రో రైలు ప్రాజెక్టు ఎం డి రామకృష్ణారెడ్డి, జనరల్ మేనేజర్ యు .జె.ఎం .రావ్, డిప్యూటి సి జి ఎం రంగారావు, భూ సేకరణ డిప్యూటీ డైరక్టర్ నాగభూషణం, తాహసిల్దార్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య జీవనం ఆదివాసీల సొంతం

- సంస్కృతి, సంస్కారాలు వారి నుంచి నేర్చుకోవాలి
- విలువలు, కట్టుబాట్లు వారసత్వ సంపదే మూలధనం
- నమ్మినవారికి న్యాయం చేయడం ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడం వారి ఆచారం
- గ్రామమే ఒక కుటుంబంగా జీవనం సాగిస్తారు
- సంపూర్ణ కుటుంబ మాధుర్యాన్ని ఆస్వాదిస్తారు జిసిసి ఎం.డీ. బాబురావు నాయుడు
- ముగిసిన ఆదివాసీల సాంస్కృతిక హక్కుల దినోత్సవం




ఆంధ్రవిశ్వకళాపరిషత్ : సంస్కృతి, సంప్రదాయాలను గిరిజనులనుంచి నేర్చుకోవాలని గిరిజన సహకార సంస్థ (జిసిసి) ఎం.డీ. బాబురావు నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ అసెంబ్లీ మందిరంలో నిర్వహిస్తున్న ఆదివాసి సాంస్కృతి ఉత్సవాలు ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య జీవనం ఆదివాసీల సొంతమన్నారు. విలువలు, కట్టుబాట్లు వారి వారసత్వ సంపదన్నారు. రాజ్యాంగ బద్దంగా ఇవ్వాల్సినది ఆదివాసీలకు అందాలన్నారు. నిరుద్యోగ యువత ఆదివాసీలలో పెరిగిపోతున్నారన్నారు. జిసిసి ఉత్పత్తుల మార్కెటింగ్, విక్రయాలలో ఆదివాసి యువత ఎంతో చురుకుగా పనిచేస్తున్నారన్నారు. ఆర్థికంగా వెనుకబాటు, 33 ఉపతెగలుగా విభజింపడబటం, అవిద్య, అమాయకత్వం వీరిని మరింత పేదరికంలోనికి నెట్టేస్తున్నాయన్నారు. నమ్మినవారికి న్యాయం చేయడం, ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడం ఆదివాసులు సొంతమన్నారు.

ఏయూ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ ప్రకృతికి, పర్యావరణానికి దగ్గరగా ఉంటూ వాటిని నిరంతరం సంరక్షించే వారిగా ఆదివాసీలు నిలుస్తారన్నారు. సంస్కృతి, కళలు వీరి వారసత్వ సంపదగా సంరక్షించుకోవడం ఎంతో మంచి పరిణామమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు గిరిజనుల సంక్షేమానికి వెచ్చిస్తున్నా ఇవి పూర్తిస్థాయిలో గిరిజనులకు చేరడం లేదన్నారు.

టిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.అక్కులప్ప నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా గిరిజనులకు అందాల్సిన రాజకీయ ప్రాధాన్యం కల్పించడం ఎంతో అవసరమన్నారు. చట్ట సభల్లోపూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఆదివాసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. తద్వారా ఆదివాసీల సమగ్ర వికాసం, అభివృద్ధి సాధ్యపడతాయన్నారు. ఏయూ తెలుగు శాఖ అద్యక్షులు ఆచార్య జర్ర అప్పారావు మాట్లాడుతూ గ్రామమే ఒక కుటుంబంగా జీవనం సాగించడం ఆదివాసీల ప్రత్యేకతన్నారు. సంపూర్ణ కుటుంబ మాధుర్యాన్ని ఆస్వాదించడం వీరికే సాధ్యపడుతుందన్నారు.కార్యక్రమంలో టిఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రప్ప, ఆచార్యులు రామ్ ప్రసాద్, బసవయ్య, అరుణ్ కుమార్, పడాల్, విశ్రాంత ఆచార్యులు వేణు, టిఎస్ఎఫ్ నాయకులు రామరాజు, వెంకటేష్, ఏయూ అద్యక్షులు సింహాచలం, కార్యదర్శి రాజ్‌కుమార్ రెడ్డి, ధనుంజయ్, వెంకటేశ్వర్లు నాయక్, శ్రీరామ్ శ్రీనివాస్, నరేష్ నాయక్,భూషణం, గిరిజన సంగాల నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్, తిరువీధుల శంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com